SANGEETHA
Jayantha Jayapalam.

AN ORIGINAL DRAMA
IN FIVE ACTS

PUBLISHED BY

Karra Atchayya,

BOOK-SELLER,

RAJAHMUNDRY.

SIXTH EDITION 2,000 COPIES.

PRINTED AT:

SCAPE & Co., by K. SUBBARAYUDU Bros.,

COCANADA.

1923.

Price 8 As. Postage extra.

కర్రా అచ్చయ్య అండ్ సన్సు, పబ్లిషర్సు బుక్ సెల్లర్సు రాజమండ్రి.

ఘూలిసుబ్బారావు పాటలు పార్టు 1	0	12
డిటో 11	0	12
శాంతగోవిందనామాలు	0	2
లంకాయాగం	0	2
నోముల కథలు	0	8
కుశలవులయుద్ధము	0	8
పెద్దకుచ్చులకథ	0	8
చిన్నకుచ్చులకథ	0	4
శ్రీజనానంద కళ్యాణపాటలు	0	1
గృహకల్లోల నివారిణి	0	8

వైద్యగ్రంథములు.

వైద్యచింతామణి 2 భాగములు.	10	0
బసవరాజీయము	7	0
వాహటసూత్రస్థానము	6	0
అనుభవవైద్యము (8 భాగములు.)	4	0
శార్ఙ్గధరసంహిత	3	0
చికిత్సాసారము.	2	8
సర్వౌషధగుణకల్పము.	2	8
ధన్వంతరినిఘంటు	2	8
శుశ్రుతశారీరము.	2	8
వశిష్టప్రోక్తము.	1	8
ధన్వంతరివిజయము	0	8
నేత్రదర్పణము.	0	8
వ్రణచికిత్స	0	8

సద్వైద్యజీవనము.	0	8
వాజీకరకల్పతరువు	0	8
నాడీనక్షత్రమాల.	0	4
రసప్రదీపిక	0	2
వైద్యరత్నము	1	8
వైద్యపదనిఘంటు గుణభూషణం	0	8
వైద్యామృతము	1	4
సిద్ధమూలికారహస్యము యంత్రమంత్రసహాయము	1	4
రసయోగరత్నాకరము	0	12
అశ్వవైద్యశాస్త్రము	1	0
చికిత్సారత్నము	1	4
సుఖరోగచికిత్సరత్నము	0	12
అనుపానమంజరి	0	8

బ్రహ్మజ్ఞానానందము.
ఇందుప్రపంచసృష్టిక్రమం
అఖండజ్ఞానము
ప్రపంచలయము
తత్వజ్ఞానవృత్తి
భగవంతునిప్రభావము
జనులగుణములు
స్త్రీలుచేయుచర్యలు
ముక్తిమార్గము
గృహస్థధర్మమార్గము
యింకను అనేకవిషయము
లుగలవు.
చదివితీరవలయును.
— 2-0

సంగీత

జయంతజయపాలము.

(ఐదంకముల నాటకము.)

ఆఱవ కూర్పు 2000 ప్రతులు.

కాకినాడ:

స్కేప్ అండ్ కో., ముద్రాక్షరశాల న్ముద్రితము.

1923.

ఈనాటకమున వచ్చు పాత్రలు.

పురుషులు.

జయంతుఁడు—కల్యాణపురాధీశ్వరుని కుమారుఁడు

జయపాలుఁడు—జయంతుని మిత్రుఁడు

చిత్రకేతుఁడు—పాంచాలపురాధీశ్వరుఁడు

వీరసేనుఁడు—చిత్రకేతుని కుమారుఁడు

జయవర్మ—చిత్రకేతునిమంత్రి

శంకఁడు—ప్రభావతియొక్క విటకాఁడు

స్త్రీలు.

చారుమతి—జయపాలుని భార్య

నర్మద—చారుమతి చెలికత్తె

ప్రభావతి—జయంతునిభార్య

మోహిని—కల్యాణపురమునను న్న వేశ్య

సంగీత జయంత జయపాలము.

నాంది.

చ. సుమతులఁ బుణ్యమూర్తులను సూనృతవాదుల దేశభక్తులన్
విమలుల సత్కృపాకరుల వేడ్కలరారగ నెప్డు బ్రోవుచున్
గుమతుల శిక్షసేయుచు న కుంఠితలీల జగంబునేలు శ్రీ
రమణుఁడు సర్వసద్గుణ ని రాజితుఁ డేలునుగాక సభ్యులన్.

సూత్రి—(నాంద్యంతమున) అతివిస్తరంబేల? నటీ! నీ యలంకారము పూర్తియైనచో నొకసారి యిటురమ్ము.

నటి—(ప్రవేశించి) నాథా! వచ్చితిని. నగలు శృంగారించుకొనుటలో నొక్కింత యాలస్యమైనది. క్షమింపుఁడు.

సూత్రి—నీకును నీ పిచ్చిపట్టినదా. ఆహా! కాంతలెంత యనాభిలాషఁ బడుచుండిరి.

నటి—నాథా! నాయజ్ఞానంబున కాగ్రహింపకుఁడు.

సూత్రి—రమణీమణీ! నిన్ననలేను. ఈ కలికాలంబునఁ గాంతలెట్లుండిరో తెలియును గదా.

సీ. బొట్టు మోటంచును బొట్టుపెట్టమాను
భామామణుల్ కడు బలిసినారు
పతిసేవ విడనాడి పరపూరుషుని జేరు
పూబోఁడు లెందరో పుట్టినారు
మానాభిమానంబు బూనకింతేని సం
సారులే దొమ్మర సానులైరి
పరపూరుషుని జేరఁ బ్రాణేశ్వరుని జంపు
బింబోష్ఠు లెందఱో వెలసినారు

తే. గీ. సలిల విహిత విచిత్రగతులఁ ॥ జెలఁగుమీనుల
నివ్వనంబు నిప్పుడో ॥ కాంతి కొల
మాఁగి విహరించి మదికి సౌ ॥ ఖ్యంబుగూర్చు
కొందమో ప్రాణహితుఁడ యా ॥ నంద మెసఁగ.

జయపా—మిత్రమా !

తే. గీ. కుసుమఫలవితానంబులు ॥ కొమరుమిగిలె
నందనోద్యానమనఁగ నా ॥ నంద మొదవె
నిందువిహరించి కడుసుఖ ॥ యించి పిదప
గృహము జేరంగఁబోదము ॥ కీర్తిసాంద్ర.

జయం—మిత్రమా ! నీయిచ్చవచ్చినట్లు చరింతము. అదిగో! ఆకాసారంబున కేఁగి యచ్చటనొకింతవిశ్రమించివృక్షంబులనుండివచ్చు మందమారుత సౌఖ్యంబును గాంచుదము. (కాసారము జేరుచున్నారు.)

జయపా—మిత్రమా' స్నేహమునకు మించినపవిత్రమైనవస్తు వీజగంబున లేదుకదా! అందుమనమిత్రత్వమునుగురించి నుడువఁదరంబు గాదు, మన మైత్రికి భంగముగలిగింప మనజనకులెంతయో ప్రయత్నముచేసిరికదా. దానఁ బ్రయోజనం బేమియు లేదు.

జయం—సఖా! ఇట్టిది యొకరివలన నగుకార్యము కాదు. మన మైత్రిని బురహరుఁడువచ్చి బాపవలెనని ప్రయత్నించినను బాయునా రము కాము. ఇది యాచంద్రతారకంబుగ వెలుఁగునదే. నీమనంబున నెట్లున్నదో మాత్రము నాకుఁ దెలియదు.

జయపా— తే. గీ. కులముపోనిమ్ము కడగండ్ల ॥ గుడువనిమ్ము
అగ్ని చల్లబడగనిమ్ము ॥ నబ్ధి నింక
నిమ్ము జనకుండు దూషింప ॥ నిమ్ము నీదు
మైత్రి వీడంగఁ దలఁపను ॥ మాన్యచరిత.

జయం—అదియే నాకుఁ గావలసినది.

(తెరలోఁ బాట వినిపించుచున్నది.)

జయం—ఆ మృదుతర కంఠస్వరం బెవ్వరిదో చూచితివా? ఏమి గానము!

సీ. వాణీమహాసతి వాయించువీణార
వం బిదియంచుభా వమునఁదోఁప
సంగీతరసమిట్లు గంగాప్రవాహమై
పాఱుచుండెననుచు మదికిఁదోఁప
హరిభక్తి యీరీతి నవతారమెత్తెనా
యనఁగ వినెడివారి కాత్మఁదోఁప
కోకిలారవమిద్ది ప్రాకటంబుగనంచు
చిత్తంబునందు న చ్చెరువుబుట్ట

తే. గీ. సరసమై తనరెడి తన స్వరమునెత్తి
పాటఁబాడుచు నిప్పుడీ బాటవచ్చు
చుండె గాంచినావె! మిగుల చోద్యముగను
నందముల కిక్కయై యొప్పు మందయాన.

(పరికించి) అహో! పాటబాడుటయే కాదు.

చ. అడుగులు మెల్లగానిడుచు నట్టిటుజూచుచు నోరచూపు సొం
పడర; పరీక్షసేయుచును భవ్యవనంబును; పాటఁబాడుచున్
వడివడిఁ బూలఁగోయుచు సు పర్వసతీమణి సుందరత్వమున్
లలి బురడింపఁగాదగిన నాతిని జూచితివే హితోత్తమా.

తే. గీ. తరుణిశారీర సౌందర్య తతులు వనము
నెల్లెడలనాక్రమించి యి ట్లెంతశోభ
గలుగఁజేయుచునుండెనో కాంచినావె
దివ్యలావణ్యసీమ స తీలలామ!

(మోహిని ప్రవేశించుచున్నది.)

మోహి — (స్వగతము)

(2) పాట — మోహిని. — జంఝూటిరాగము — త్రిశ్రజాతి

1 నాసరిమాయదారి । నాసాటితంత్రకారి । కాంచినానేభువిని ॥ కామినులయందుమీరు !
లేనిపోనిప్రేమచూపి । మానవులబండవైచి ॥ మానధనమెల్లగొని । పసిబూసిపంపుదాన ॥ నాసరిమాయదారి ॥

2 తంత్రములబన్ని మైత్రి । తలగజేసిచింతముంచు । సూత్రమును బట్టినాను । చూడుడయ్యనామహిమ ॥ నాసరిమాయ ॥

సీ. మాయమంత్రము బన్ని ౯ మహితగుణాఢ్యులఁ
జెచ్చెర వశులుగాఁ ౯ జేయుదాన
పటువేషమునుబూని ౯ విటకాండ్రవంచించి
ధనమునెంతైనఁ గై ౯ కొనెడిదాన
లేనట్టిపోరుగ ౯ ల్పించి జనుల్ మెచ్చఁ
బతిసతులను నెడ ౯ బాపుదాన
కల్లప్రేమలజూపి ౯ కాంక్షదీరంగను
జేసెద జారుల ౯ సేవకులుగ

తే. గీ. నిదియునదియంచు లేదికి ౯ నెన్నియైన
చేయఁగాఁగల సతతంబు ౯ చెలువుమీర
తోడివేశ్యలు నన్ను సం ౯ తోషభావ
మూని సేవించుచుండంగ ౯ నుర్వియందు.

మహారాజుగారు నన్ను బిలపించి జయంతజయపాలురమైత్రికి నెట్లయిన భంగముగలిగింపుమని యానతిచ్చిరికదా. ఇప్పుడా కార్యంబు నందు నే నేమరక ప్రవర్తింపవలెను. (జయంతజయపాలురఁ జూచి) ఇరుగో వారిక్కడనే తటస్థించినారు.

జయం—(మోహినినిజూచి) మిత్రమా ! తరుణీమణి నిప్పుడు కఱవుదీరఁ జూడవచ్చుచు చూడుము

చ. కమలభవుండు వేడ్కఁజిర | కాలము ఘోరతపంబు జేసి, యీ
కమలముఖిన్ సృజించెనటు | గాని యొడల్ మదినెంచిచూడఁగా
విమలమృదుత్వముల్ సొగసు | వేడ్కలునిండిచెచూపుగోపులున్
సుమహితదేహసౌష్ఠవము | శోభిలుచుట్టులు ప్రాణమిత్రమా.

భళిరా! ఈయిందుముఖి సుందరవదనారవింద సందర్శనంబుఁ జేసి నాజన్మము పావనంబైనది. ఇట్టి తరుణీశిరోమణిం గూడని నాజన్మ మేల ? సఖా ! ఈమెయెవ్వరో యరయుదమా ?

జయపా—అరయ నవసరము లేదు. ఇది మన పురంబుననుండు వేశ్యయే.

జయ—అట్లయినచో నేఁటిరేయి దీనిగృహంబునకు మనము బోవచ్చును.

జయపా—

చ. హరహర యెంతమాట హితు | డాయిటులాడఁగ నెట్లుతోఁచెనో
పరవనితన్ రమించుటలు | భావ్యమె శ్రేయముసంప్రదాయమే
స్థిరతర కీర్తిపోవుగద | చెల్వగనవ్వరె చూచువారలున్
సిరతము మానసంబునను | నీరజనేత్రియుఁ గుందుచుండదే.

జయం—నీవనిన ట్లీమె పరవనిత కాదుకదా. వేశ్యయేకదా. కావున నేఁటిరేయి నాకోరికం దీర్చికొందు.

జయపా—మిత్రమా !

తే. గీ. ఎవఁడు ధనమిచ్చు నాతఁడే | ధన్యుడటంచు
వలపుఁ జూపించుచుండి ద్ర | వ్యంబు గొందు
రెపుడు నిజమైనప్రేమ లే | దింతయైన
మాయలకు లంజలకొలంబు | మాతృగృహము.

తే. గీ. ధనమునిచ్చిననెపుడు ము ౯ దంబుగూర్చు
ధనమునీయంగ లేకున్న ౯ దరలఁజేయు
కంచుకాగడఁ బెదకిన ౯ గరుణలేదు
వివిధ కుగుణగణోపేత ౯ వేశ్యమాత.

వేశ్యాంగనలపొందు హేయభాజనంబని నీకుమాత్రము తెలియదా ? తెలిసియుండియు నిట్టుల యజ్ఞానాబ్ధిలోఁ బడెదవు.

జయ—సఖా ! అనేకమందయాండ్రఁ దిలకించితినిగాని యీయందచందంబులుగల కుందరదన నెన్నఁడును వీక్షించియుండ లేదు. ఈకాంతామణింజూచినయంతనే మారుండు నాపై శరంబులఁ బఱుపసాగెను.

జయపా—పెద్దలచే హేయంబుగఁ జూడఁబడుచున్న యీవేశ్య పొందు నభిలషించుచున్న నిన్నేమని వారింపఁగలను. చాలుఁజాలు. ఇంక నీవాసంగతి గట్టిపెట్టుము.

మోహిని—(స్వగతము) అదుగో! రాజకుమారుండును నతని సఖుండును నేదియో సంభాషించుచున్నారు. ఇప్పుడు నేనొక చిత్రమును జేసి యాపిదప నేమగునో యీప్రాంతంబునందుండి వీక్షించెదను. (మంత్రికుమారుం జూచి చేసైగఁజేయుచున్నది.)

జయం—మిత్రమా ! నిన్నేటికో యవ్వారాంగన పిలుచుచున్నది. ఒక్కసారి బోయిరమ్ము.

జయపా—(వేశ్యను సమీపించుచున్నాఁడు.)

మోహి—(మంత్రికుమారుంజూచి) మంత్రికుమారా ! వచ్చితివా? ఇటురమ్ము. నీకొకరహస్యంబుజెప్పెదను. (అని చెవిలో నేదియో చెప్పి నిష్క్రమించుచున్నది.)

జయపా—ఛీ! కులటా! ఆఁడుదానవు కాఁబట్టి బ్రతికిపోతివి (అని జయంతుని సమీపించుచున్నాఁడు.)

జయం—(జయపాలు నవలోకించి) సఖా! నిన్నా వారాంగన యెందులకుం బిల్చె?

జ. పా—ఏమియు లేదు. ఏదో రహస్యము చెప్పెదనని చెవిలో "వడ్లగింజలో బియ్యపుగింజ" యని పలికి తనదారిని బోయెను.

జయం—ఏమి! అట్లని చెప్పిపోయెనుగా! వంచన జేయు పలుకు లెప్పుడు నేర్చుకొంటివి?

(3) సాంగు—జయంతజయపాలుర డైలాగు మోహన-రూపకము

1 జయపా॥ దైవసాక్షి నామాటయథార్థము సుమి నమ్మమీ॥ దైవసా॥
ఈవేశ్యలమాయమట। లిట్లేమోసగించుమీ॥ దైవసా॥

2 జయంతు॥ చాలుచాలుచలుపుడవని। చాలమోసపోయితి॥ చాలు॥
పిలచివడ్లగింజలోని బియ్యమంచు జెప్పునా॥ చాలుచాలు॥

3 జయపా॥ అనృతమాడు వాడగాను। అనలసాక్షిగా నేను। మనసు
కలతపరచిమనల। మైత్రిచెరుప। జెప్పనా॥ దైవసాక్షి॥

7 జయం॥ నాకుదెలుపనిచ్చలేక। సాకుపన్నినావుగా। రాకునా
దు చెల్మికినిచి। రాకుగలైనాకిక॥ చాలుచాలు॥

జయపా—నీపాదసాక్షిగ నిక్కంబుబల్కితిని. ఇందసత్యమెంత మాత్రమును లేదు. అనుంగుసఖా! నాసంగతి నీవెఱింగియు నిట్లేల పల్కెదవు?

జయ—ఓరీ! జడమతీ! నీసంగతి నెఱుంగక మోసపోతిని. ఆహా! ఎంత టక్కుటమారవిద్యలు నేర్చితివి! నేనభిలషించిన యారమణింగూడ దలంచి యా కాంతతో నెద్దియో సంభాషించి నాయెద్దనసృతంబులు బల్కుచుంటివా?

తే. గీ. బాల్యమిత్రుండవంచు నా భావమందు
దలంచితినిగాని యీరీతి దలంపలేదు

భళిర గనుఁగొంటినేఁడు నీ మైత్రిమహిమ
చాలుఁజాలింక నిదె నమస్కారమయ్య.

జయపా—(తనలో) అక్కటా! ఆటకు న్లాడి యెంతగార్యంబు చేసెనుకో ఎవ్వఁడును నాయందు నిందవేయని ప్రాణసఖుండు నేఁడిట్లు పలుకసాగెను. ఇప్పుడేమి చెప్పుదును? (ప్రకాశముగా)

ఉ. తల్లినిగోరినట్లుసుమి తథ్యముబల్కుచు నుంటినిప్పు డు
త్ఫుల్లసరోజనేత్రి రతి బొందఁదలంచిన వాఁడనేని నా
యుల్ల మసత్యముం బలుక నొప్పదు నీకడ, నివెఱుంగవే
సల్లలిత ప్రతాపగుణ సాగర నీవిటులాడఁబాడియే?

జయం—ఈమాటలకేమిలెమ్ము. ఎంతటివారైనను నిట్టి సమయంబులం దన్నృతంబులాడి తీరుదురు. ఆహా! చిన్నతనంబునుండియు నిన్నునమ్మి మోసపోతిని.

తే. గీ. పాముకకుఁ బాలువోయుచు భవ్యమతిని
బెంచి పెద్దదానిగఁజేయ నంచితముగఁ
గరుణబూనక కఱచెడి కరణిగాఁగ
నొప్పుచున్నది నీచేష్ట ముర్వియందు.

జయపా—(తనలో) ఆహా! ఇప్పుడేమందు. అయ్యో! ప్రాణపదంబగు సఖుండు నన్ను నిష్కారణంబుగ నిందించుచున్నాఁడు. కట్టా యేమిసేయుదును? (ప్రకాశముగా)

తే. గీ. లేదు నాయందు దోషంబు లేదులేదు
ఎపుడు మోసంబుచేయఁగ నెంచలేదు
అన్నృతమాడంగఁ దలఁపలే దాత్మయందుఁ
గరుణఁ జేపట్టి రక్షింపు వరసఖుండ.

మిత్రమా! బాల్యంబాదిగ నెన్నఁడును నీతో నసత్యమాడక నా ప్రాణములకన్న నిన్నెక్కుడుగఁ బ్రేమించుచు సంసారము నైనను సరకు

గొనక నీతోడిదె లోకంబని చరించుచున్న నన్నీరీతింబలుకన్యాయమా?

జయం——చాలుఁజాలు. ఇంకననవసరప్రసంగము చేయుంబోకుము.

ఉ. చాలునుజాలు స్నేహితపు । సంగతులన్ గనుగొంటి జక్కఁగా
బేలతనంబుబూని యువి । వేకుడనై చరియించినాఁడ నీ
లీలను మైత్రి; చిత్రమగు । లీలల వంచఁ జేతువంచునో
బాలిశ! యెంచలేదెపుడు । భావమునందున వేయునేటికిన్.

ఇంక మారువలుకక గృహంబునకుంబొమ్ము. నామిత్రత్వమును నేటినుండి మఱచిపొమ్ము.

జయపా——సఖా! ఎంతకర్ణకఠోరములగు పల్కులఁబల్కుచుంటివి?

మ. అకటా! నన్నిటులాడ బాడియగునా । హా! మిత్ర! యేమందు? న
య్యకలంకాత్ముని పదసాక్షిగను నా । యందెప్డు ద్రోహంబు లే
దొకయింతేనియుఁ జెల్లునే యిటులుకో । పోద్యోగముంబూనగా
నిఁక నేడేడకుఁబోదు దిక్కెవరు నీ । వేకాక భూమండలిన్.

జయం——

మ. బ్రతిమాలన్ బని లేదు లేదు వినుమా । సల్మాటలిం కేల, ని
శ్చితముఁ దెల్పితినీకు స్నేహమికఁ గాం । క్షింపంగఁ జిత్తంబు, స
మ్మతినింబూనది కేమిచేసెదను బో । మ్మా వేగ నన్వీడి, సు
స్థితసౌఖ్యంబును జెందు వారవనితన్ । జెల్వొందఁగా గూడుచున్.

జయపా——హరహరా! ఎట్టిమాటలాడుచుంటివి. నిన్నుఁబాసి నే నెందుబోగలను. మిత్రమా! నామనంబు బరిశోధించుట కిట్లాడుచుంటివా లేక నాకర్మఫలం బిట్లుండెనా. నిన్ను విడనాడి త్రుటికాలంబైనను జీవంబులతో మనగలనా? నీవిషయమై నేనెప్పుడును ద్రోహంబు దలపలేను. అట్టిదేదైన నుండెనేని గరుణింపుము.

జయం——(స్వగతము) ఈదుర్మార్గుడు నన్ని దివఱకెంత మోసము చేసినాఁడో. ఈతనిస్నేహంబున మఱగి నేను సంసారసుఖంబులుగూడ

మఱచియుంటిని. ఇంక నేను నేటిదినంబున మాతండ్రిగారి సెలవుగైకొని మాయత్తవారింటి కేఁగి జాయాందిలకించెద.

జయపా — స్నేహితుడా! నాప్రార్థనమంగీకరింపవా.

జయం — ఇంక నీవాసంగతి దలపెట్టకుము (అని నిష్క్రమించుచున్నాఁడు)

(4) పాంగు — జయపాలుడు ఫేల్వారాగము-ఆదితాళము

1 ఎంతచేసెనీవేశ్యతా । మంతనమున మామైత్రిచెరచెనయ్యో॥ ఎం॥ పిలచివద్దగింజలోననున్నది । బియ్యపుగింజనిపలికె । నాచెలువుడిట్టిమాటనమ్మకెంతయు । నలిగినన్నుబోనడచె । యీమాయలఘుచింతనెట్లుదాటిబ్రతుకుదు । నవనిలోనహాశౌరి । గిరిధారి । యేదారి । దనుజారీ॥ ఎంతచేసెనీవేశ్య॥

2 ధరణిలోనవేశ్యకాంతలెంతటి । తంత్రమైనబన్నుదురు । శరధివారిచేట చెరగనేర్తురు విరతురావమోకాల । యీసరసి జాండముబంతులట్లగొని । చక్కగనాడెడువారు । మననీరు । ధననారులిలవారీ॥ యెంతచేసె వేశ్య॥ యెంతచేసె॥

జయపా — అక్కటక్కటా! ఆమాయలాడి యెంతచేసినది. దానిమూలంబుననఁగదా మాస్నేహము భంగమైనది. అయ్యయ్యో! తృటికాలంబైనను నన్ను బాసి యెరుంగనిమిత్రుండు నన్నుఁబాసె. హా! దైవమా! నాకిట్టిచింతగూర్ప నీకు న్యాయమా. (యించుక యూరకుండి) స్నేహంబునకు మించిన వస్తువు మరియొంకు లేదుకదా. ప్రాణమిత్రుఁడగుజయంతుఁడే నామైత్రివలదని నిరాకరించినప్పుడు నేనీపురంబుననుండనేల? సన్యాసివేషంబు ధరియించి నాయిచ్చవచ్చినస్థలంబులందుఁ జరించుచుఁ గాలంబు గడపెదను. (నిష్క్రమించుచున్నాఁడు.)

[వెంటనే మోహిని ప్రవేశించుచున్నది.]

మోహిని—(స్వగతము) నాతంత్రము బాగుగా ఫలించినది. వీరిరువురి మైత్రికిని భంగముగలిగినది. అవును. భంగము కలుగ కేమగును. నేను చేపట్టిన కార్యము మరియొకతీరున జరుగునా. ఇంక నేనీసంగతి రాజుగారికిం దెలిపి బహుమతిం గొనియెద.

(నిష్క్రమించుచున్నది.)

ఇది ప్రథమాంకము.





సంగీత జయంత జయపాలము.

ద్వితీయాంకము.

పాంచాలపురము.

[ప్రభావతి సౌధము.]

(5) సాంగు—జయపాలుడు కళ్యాణిరాగము-రూపకము

1 పాలనీళ్ళబోలు చెలిమి । పాడువడెనుగా॥ దైవవిధిని॥ పాల॥ ఏలబ్రి
తుకుసఖుని బాసి । యొదుఁజొచ్చెదా॥ కష్టైనగుచు॥ పాల॥

2 మాయదారి పాడువేశ్య । మాటసెల్లెగా॥ మాయెడలను॥ మా॥
మాయపనిపతిపుత్రుడు । దాయయయ్యెఁగా॥ ఏమిసేతు॥ పాల॥

జయపా—(సన్యాసివేషముతోఁ బ్రవేశించి) ఆహా! కాలసంతయు నొక్కతీరుగఁగడప నెవ్వరికినిఁ దరంబు కాదుగదా. త్రుటిలో నేమి సంభవించునో యెవ్వఁడు నెఱుఁగలేడు. బాల్యంబునుండియు నెన్నఁడును నెడఁబాయని మామిత్రత్వమునకు భంగముకలిగినది. ఆహా! మిత్రునిపైఁప్రేమ యెంతచేసినది. సన్యాసివేషముగూడ వేయించినది(పరికించి) ఇదియేకదా. నామిత్రుడగు జయంతుని భార్యాగృహము. ఆతనిపైనుండు ప్రేమను వీడలేక యత్తవారింటి కరుదెంచునతని నెఱుకలేకుండ వెంటఁబడి వచ్చితిని. ఇప్పుడు నేనేమిసేయుదు? (ఇంచుక యూరకుండి)చేయుటకేమున్నది. ఈయరఁగుపైఁబరుండెదను(అనిపండుకొని)

మ. సతతంబుఁ ఘనమైత్రి పెంపెసఁగ మేల్ శయ్యాతలంబందు నా
క్షితిపాలాత్మజుతోడఁ బండుకొనుచున్ బెల్వొందు నేనిప్డు డా

హితుఁడై ప్రేమనువీడలేక యకటా - యీతిన్నెపైఁ బండితిన్
స్థితికేమందును జెప్ప గాఁదరమొకో - స్నేహానుబంధంబునన్.

ఎన్నటికైనను స్నేహితునితోఁ గలసి సంభాషించు భాగ్యంబబ్బునా; ఆభాగ్యంబు లేకపోయినను నాతని ముఖకమలసందర్శనంబుచేతనైనను నామనస్తాప మొకింత పోగొట్టుకొనుచుందు. (ఇంచుకయూరకుండి) ఆహా ! నిద్రపోవుదమన్నను రాకున్నదికదా. నిలుచున్నను, గూరుచున్నను, మేల్కొనియున్నను, శయనించుచుండినను, మిత్రుని సంభాషణయే వినఁబడుచుండును, (జయంతునుద్దేశించి)

క. నడచితివె నీమాటల
కడుగైనం దాఁటి యెప్పు - డతిక్రూరుఁడవై
ముడిచితివే పరధనముల
విడనాడఁగ నేటికయ్య - వీరచరిత్రా.

ఇంతకును మనమైత్రిని భంగముసేయుట కావారాంగనయే ముఖ్యకారణము. (మోహినినుద్దేశించి)

తే. గీ. పరఁగ జయపాలజయంతుల - భవ్యమైత్రి
లతను ద్రెంచివేయుటకునై - క్షితితలమున
బుట్టికను బొందియుండెఁగా - బోలు నకట
నిక్కముగఁ జూడనీమోహి - నిగజంబు.

(జయంతునుద్దేశించి) సఖా ! జయంతా ! పరిపూర్ణజ్ఞానసంపన్నుఁడవగు నీవుకూడ నజ్ఞానాబ్ధిలోఁ బడితివే. నాపల్కులనించుకయు నమ్మకపోతివి. అక్కటా ! నామైత్రివీడితివి. (అంతలోఁ దలుపుదీయు చప్పుడు వినవచ్చును.)

జయపా——(తలుపులు చప్పుడువిని) తలుపుచప్పుడగుచున్నది. ఎవరైన నివతలకు వచ్చుచుండిరికాఁబోలు. ఇచ్చట శయనించియున్న

నన్నుఁజూచి యేమియు ననరుకదా. సన్యాసివేషధరుండనై యున్నన న్నెవ్వ రేమననెంతురు ?

ప్రిభా—(తలుపుఁదీసికొని రాజవీధిలోనికివచ్చి) ఆహా ! నేఁడెంతయుఁ బ్రొద్దుపోయినది, నాథుఁడు వచ్చియుండుటచేఁతగదా యిట్టులాలస్యమైనది. ఇందుకా మేదరి యెంతయాగ్రహించునో. కానిమ్ము. త్వరగాఁబోయి నాథుఁడు నిద్రనుండి లేవక పూర్వమే యరుదెంచెద (నడచుచున్నది)

జయపా—(ప్రిభావతినివిలోకించి)ఏమిదీ! ఆశ్చర్యముగనున్నది. ఈతరుణీమణి యెవ్వరో యొంటిగా నెక్కడికో పోవుచున్నది. (ఆలోచించి) అంతఃపుర పరిచారిక కాదుగదా. అ..ఐనచో నర్థనిశీథమందుఁబోవనేల? నామనంబునందణుమాత్ర మనుమానముజనించుచున్నదివివరైన నేమి? ఈమెయెక్కడికేఁగునో! నీమెకెఱుక లేకుండ వెంటనేఁగియుదంతం బారసెద. (అని నడచుచున్నాఁడు.)

(అంత తెర లేచును.)

(మేదరిగృహము).

ప్రవేశము — మేదరి వెంకఁడు.

(తనలో ఆకసమువంకజూచి) అబ్బో ఆకసానపిల్లలకోడి నచ్చరత్తం అపుడే చాలదూరం పోయింది నాముద్దులమితారి పభావతిసాని యింకనూ రాకున్నదే! ఆయంచగున్న యిప్పుడేఒచ్చునోయిక నేఒచ్చునో యని చూడలేక నాకన్నులు పొడికన్నులైపోయినవి అబ్బబ్బాపానింయి సుగుంతోందిగంద! మా రాస్యం ఓరికి తెలలేదుకద ! తెలిస్తే నాపాణాలు పోయినట్టే సందేలమా రాచోరి పిల్లతో పొత్తు పాణాలు తీస్తాదేమో అని బయంఅగుసుండాదికాని ఆ లేతమావిసిగురు బోలు ఆయొయ్యారి బామనుతలుచుకుంటె నావళ్ళంతా కాకరకాయలాగున జలపరిస్తాది యిరాళియెత్తాతాది కల్లెర్రబడతాఉ ఆజాయనినాకు పిచ్చెత్తుతాది

కరచేపాము కొట్టేభూతము కానరాగ. సిగాలెక్కుతాయి. కూడుసై చదు. ఏమిసేయును మరి కాని, నిజానికి తలిస్తే యెదవపనేకాని ఓడిపెళ్ళా న్ని మరోడాతగులొక్కనిసిగ్గులేక నాసిబాసి యెందరు పోకిరిలంజకొడు కులు నావంటివాళ్ళున్నారు యింతకూనాపున్నెంసేత ఆరాసపిల్లనాకు లబించిందికానిఅందరికిలబిస్తుందా. నాపున్యెం నాబాగ్యెం. నాఅదరోట్టం. మంచిదీ ఏంసెప్పమూ. యీయాలింతాలస్యెందానిమొగుడుగీనిరాలేదు గంద (ముందుచూచి) అదిగో అదిగో నామిటారికత్తెనాగురివిందపూల బంతి తక్కుచూతాగచూ వస్తోంది. రానీ దీనితస్సాజెండా నాతడా ఖా చూపిస్తాను.

[జయపాలుడు రహస్యముగ వెనుకనుండి వచ్చుచుండ ప్రభావతిప్రవేశము.]

వెంకడు.—అదిగో అదిగో నారతనాలమూటవచ్చినది రారా అయితే ప్రభావతీ నేడింత జాగేలసేసినావో చెప్పమూ?

[కనబడకుండ దాగియుండును.]

(6) పాట—వెంకడు—బారువ-ఏకతాళం

1 ఓసోసిరాసపిల్లవొచ్చేసినావటే । చూసుకోవె నాదీతమాస॥ ఓసిపి ల్ల॥ చూసుకోవె నాదీతమాస॥ నిసిరేతిరామొకదె । నేడేలరావే । వసివాడినానేయీమాల॥ ఓసిపిల్ల॥ వసివాడినానేయీమాల॥యి ప్పుడేవస్తావో యికనేవస్తావో । యెదురొచ్చిసూసూతున్నానే।కా సింతసప్పుడైన నీవానుకొంటినే । చొప్పుతగ్గిపోయె । చూపుతొ లగీపోయె । మొప్పులకుప్పా రాగదవే॥ ఓసిపిల్ల॥

2 యీయెదురుబద్దాతో । యీపుపెట్లుగొడతాను । ఏమేయింతాజాగు సేయా॥ ఓసిపిల్లయేమే యింతాజాగు॥

ముద్దులిత్తూనంచు । మురిపేముంశో నుంటి । సుద్దులాడావేమొశోభా నమురావె । మొద్దూలాగపల్కవేమె । ఓసిపిల్ల గద్దారితనమూలె నాశో । నీవింతపొద్దూపుచ్చానే లెచిలుకా । సెప్పవేమి ॥ఓసోసి రాసపిల్ల॥

వెంక—(ప్రిభావతింజూచి) అన్నులమిన్నా । నేఁడింతయాలస్య మైన దేమి?

జయపా—(స్వగతము) ఈమెమాత్రి మెవ్వరో తెలియకున్నది. వీఁడుమాత్రిము మేదరియని తెలియుచున్నది. అయినను నీమెయేమి ప్రితుత్తరంబిచ్చునో చూచెదను.

ప్రిభా—ఓయీ ! మేదరనాయకా! నేఁటిదినంబున నాభర్తయు రుదెంచుటంజేసి యాలస్యంబైనది. కావున క్షమింపుము.

జయపా—(తనలో) హా! తెలిసినది. ఈమె తప్పక యీపురంబునేలు రాజునకుఁబుత్రియు, నామిత్రుఁడగు జయంతునకుభార్యయు నైయుండును. "నాభర్త నేఁటిదినంబున వచ్చుటంజేసి యాలస్యంబైనది" యని వక్కాణించుచున్నది. నేఁటిదినంబున నిచ్చటికివచ్చినది నా మిత్రుఁడేకదా.

తే. గీ. నీచ మతినీచమంచును ♩ దోఁచనీయ
 దెట్టిదుర్మార్గ కార్యంబు ♩ నేనిసేయ
 బుద్ధిపుట్టించుచుండును ♩ మోహ మహహా
 యెట్టివారలకైనను ♩ నెంచిచూడ.

అయినను ముందుగఁ దొందరపడనేల. ఇంకనునీమెసంభాషణ విందును.

వెంక—ఏమీా నీమగడేవచ్చినాడా! జయంతుడేనా?

ప్రిభా—కాక మరెవ్వరు !

జయపా——(తనలో) ఇప్పటికి స్పష్టమయినది. ఈతరుణిజయంతుని భార్యయే. అక్కటా! ఇందుకేమనిచింతింతు.

మ. జననంబందెను రాట్కులంబున మహా సౌభాగ్యముఁ గాంచిన
ద్రజదూరుండగు మాజయంతునకు భా ర్యారత్నమై వేసవేల్
వసితల్ భక్తిమెయిఁ నిరంతరము సే వల్ సేయుగానుండు, ని
వ్వనితారత్నము సిగ్గులేక యకటా భావ్యంబె యిట్లుండఁగన్.

ఆహా! పావనంబగు వంశంబునఁ గళంకముప్రాప్తించుట యిట్టివారి వలననేకదా.

క. ఎక్కడ రాడ్వంశము మరి
ఎక్కడ మేదరకులంబు నింతేనియు లో
నక్కట సిగ్గునుబూనక
యిక్కన్నియ పీనిఁగూడు టేడ తలంపన్.

(ప్రభావతి నుద్దేశించి)

తే. గీ. నిన్ను గుణరాసిగా నెంచె సిధవ్రుండు
కులటవై యొప్పుచుంటివి కోర్కెమీర
నుభయకులంబులకీర్తికి నుర్విలోల
భంగముఁ గల్గఁజేసితె పాపచిత్త.

ఓసీ! ఛండాలి! నీవు వేశ్యవై జన్మించుటకు మారుగా సుక్షత్రియకాంతవై పుట్టితివి నీమూలంబున నెంతమందికి దుర్యశంబు సంభవించునో యెఱుఁగలేకపోతివి.

వెంక——నీభర్తయేవచ్చిన నీవువాకడకికి రాకుము. నీదారినీవి నాదారినాది వేగపొమ్ము.

ప్రభా——నిన్ను నమ్మియున్న నన్నుఁ గన్నుచూపునఁ జూడనొల్లవా యమా. నీవేనాకు బ్రాపని మది సంతోషపడుచుంటి.

జయపా—(తనలో) ఆహా ! ఈకులటయెంతసిగ్గువీడిపలుకుచున్నది. తుచ్ఛుండగు వీనిసంగతి నెడబాయలేక యెట్టికర్ణకఠోరమగు పల్కులనగ్గడించుచున్నది. అక్కటా ! భగవంతుడీమోహామునుదానినేల సృష్టించెనోకదా !

వెంక—ఇంకనిన్నాతడు తనయింటికి తీసికొనపోవునుగదా యిక నీకునూ నాకునూ యెట్లుపొత్తుకలుగును ?

ప్రిభా—నిన్ను విడనాడియేగుదునని కొంటివా. అట్లెన్నటికిని తలంపకుము.

వెంక—వెళ్లకయేమి చేసెదవు ?

ప్రిభా—మరియొకప్పుడు వత్తునని పలికెదను

జయపా—(తనలో) ఈజారిణి భర్తలేనంతకాలంబును వీనితో సుఖంబుగ వర్తించుచున్నది. ఇప్పుడుకదా సతులనుబుట్టినింటకడపెద్ద కాలముంపంగూడదని నాకుం దోచినది. ఉంచినను నందఱునిట్లేయొనర్తురా ! ఎక్కడనో యిట్టిదుష్టచిత్తులుందురు.

వెంక—ఎప్పటికైన నివత్తపాటింటికేగవలసినదానవేకదా ?

ప్రిభా—అట్లయినచో నిదగ్గఱనున్న కత్తినాచేతికొసగుము; చిత్తంబున భీతిలేక నిదురించుచున్న నాధునిం జంపివచ్చెదను. పిదప మన మిచ్ఛాలీల వర్తింపవచ్చును.

వెంక—అట్లుతప్పక చేసెదవా ! అటులైనచో గానిమ్ము.

జయపా—(తనలో)

మ. కులటా ప్రాణధవుం వధింప మదిలో గోర్కెన్ విలోకించితే
తులువా! మేదరి! భీతిలేదె యిటు నీ కిట్లో గూడియున్నట్టియీ
లలనం భర్తనుజంపి రమ్మనుచు నా హృద్దంబునం జెప్పుదే
యిల మిమ్మిద్దఱజ పిరనవింనుం డఘుం బింతేనియుర్ రాదుగా.

(7) సాంగు—జయపాలునకు చూచి. అటతాళం.

1. ఎంతకైనను తగినదానవె । యతిభర్తృనాశిని । కాంతుగొంతుక కోయనెంతటి । కార్యమున్ దలపెట్టితే॥ ఎంత॥

2. మేకవన్నెల పులివివైపతి । మిఱ్ఱింగజూచితె ఘాతకీ । నీకన్నో మేదరిని గూడుచు । విభునిజంపగ నెంచితే॥ యెంత॥

3. అకటా స్త్రీజాతి ధారుణి । నెంతకైనను జాలదే । మక్కువలు చూపించి విషమయ మానసంబున జెలగరే॥ ఎంత॥

(ఇంచుకయాలోచించి) ఆహా! కలికాలంబున నెన్ని చిత్రంబులు గనుపించుచున్నవి. స్వమతస్వగౌరవాభిమానంబులడుగంటినవి. లజ్జవిడనాడఁబడినది. సజ్జనులకు హాని తేఁదలంచుదుర్మార్గులనేకులుప్రబలిరి కూటసాక్ష్యంబులొసంగి ధనంబుగ్గొనుచు మహానుభావులమని విఱ్ఱవీగు నవివేకులా పెక్కుమందికలరు. ప్రార్థనలంగీకరింపక, తుదకు దానికిఁ బ్రత్యుత్తరంబైనను,నిచ్చె నేవి పరువుపోవు నేమోయనితలంచుచు, మంత్రిలహస్తంబున బొమ్మలులాగున నాడుభూనేతలు వెలసినారు. గురుశుశ్రూష జేసి సమస్తవిద్యల నభ్యసించి తుదకు గురుపులపైఁగాలుద్రిప్పుకొంటెశిష్యులుప్రబలుచుండిరి. పెద్దపెద్దయుద్యోగంబుల కాసించికొందఱుకుమతులు తమభార్యలయెడ జేయుదుర్మార్గకృత్యంబులుదలంపరాదుకదా. పతిసేవవిడనాడి స్వైరిణీవృత్తిబూని చరించు సంసారతరుణులుసిగ్గులేక మందమందలుగ బయలుదేరుచుండిరి. నేఁడువిటకానిపైఁబ్రేమచేఁ దనభర్తనుగూడ,జంపఁదలంచుగాంతను గన్నులారఁ గంటిని. ఓహో! ప్రపంచంబున నింక నెన్నిమాయలు కలవో!

ప్రభా—మేదరనాయకా! ఆలోచింపకకత్తినొసంగిపంపుము.

వెంక—(కత్తియొసగి) ఇదిగో నీవీకార్య మేలా చేసెదవోయమా యేరికైన తెలిసినచో నీమాటకేమి ముందునాపుట్టిమునుగును ఏలాగైన నీమగని తుదముట్టించినచో మనము యిచ్ఛవచ్చినట్లు తక్కరబిక్కర లాడుకొనుచు ప్రాణాలున్నంతవరకు హాయిగానుండవచ్చును.

ప్రభా—అతరహస్యము గజరిపివచ్చెద (నిష్క్రమించుచున్నది)

వెంక—(నిష్క్రమించుచున్నాఁడు)

జయపా—(స్వగతము) ఈపాపాత్మురాలీతుచ్ఛుని బొందుటకై భర్తఁజంపుటకేగినది. ఆహా! నాప్రాణమిత్త్రుండగుజయంతుఁడుభార్య హస్తంబున మడియునా. అక్కటా! ఇప్పుడేమిసేయుదును ? (ఆలోచించి) దీనికి నాలోచింపనేల?

తే. గీ. ప్రాణమిత్త్రునివేగ జంపఁ బంగనున్న
యతివనిప్పుడు వారించి యనుఁగుసఖుని
ప్రాణములగాచి వెలయుటే భవ్యమార్గ
మంచు జిత్తంబునందుఁ దలంచువాఁడ.

కావున నేమాత్రమును జాగుసేయక సీమెవెంటనేఁగి యెట్టులైనను నాప్రాణమిత్త్రుని ప్రాణంబుల గాపాడెదను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

రంగము:—ప్రభావతిసౌధము.

ప్రభావతి—(ప్రవేశించి తలుపుదీసి) అందఱును నిద్రావస్థనే యున్నారు. నాకార్యము నెరవేర్చుకొనవచ్చును. (అనినిద్రించుచున్న జయంతుని సమీపించి) ఆహా! ఇప్పుడు నేనీతనిజంపవలసినదేనా. ఇట్లాచరించితినేని యీతఁడు మడిసి యనంతము నామొగంబుజూచువారెవ్వరు? వితంతువునై యొరులకంటఁ బడఁగలనా. భర్తనుజంపిన మహాపాతక మెన్నటికైననుబోవునా. ఒకవేళ ప్రపంచంబున కీసంగతిముందుముందు దెలిసెనేని నన్ను నిందింపరా. కావుననీకార్యము సేయకుండుటయే మేలని తలంచెద. (ఆలోచించి) ఇప్పుడీకృత్యంబు సేయుట మానితినేని మేదరిస్నేహామునకు భంగమువచ్చును. అతనిబాసి యొక్క త్రుటి కాలంబైనను మనఁగలనా కావున నేననుకొన్న కార్యము చేసితీరెద. (కత్తినెత్తి) శరీరము కంపమెత్తుచున్నది. హృదయంబునధైర్యమాఁగుట

లేదు (ఇంచుకయూరకుండి) అక్కటా! ఎంతపాపకార్యము సేయఁదలం
చితిని! భర్తను జేతులారా జంపఁదలచుచుంటినే. (ఆలోచించి) ఇంక నా
లోచించినచోఁ బ్రయోజనము లేదు. ఆలస్యంబైనచో ముప్పువాటిల్లు
ను. ఏమైనసరే వధించితీరెదను. (జయంతునికంఠంబునకత్తివేయును)

జయపా—(తొందరగాఁ బ్రవేశించి)

శా. ఘోరంబైన ఖరాసిఁబూని మదిలో జంకేమియున్ లేకయీ
మాఱాకారు వధించి మేదరికుల న్ప్రావిర్భవున్ గూడఁగా
ధీరత్వంబున నెంచినట్టి నిను నద్ధిన్ నే నిరూపింపఁగా
జేరన్ వచ్చుచునుంటి చంపకుమి రా జీవాత్మప్రాణేశ్వరున్.

(ప్రభావతి కరము పట్టుకొనుచున్నాఁడు.)

ప్రభా—(జయపాలుంజూచి)

చ. ఎవఁడవురోరి నీవిటు లొకింతభయంబును బూనకుండ, భూ
ధవసుత సౌధరాజము ముదంబునజొచ్చి కరంబుబట్టుదే.

జయపా—

ఎవఁడనునైననేమి రమణీ పతిజంపఁగనున్న నిన్ను భూ
ధవునకుబట్టియీయఁగ ముదంబునవచ్చితి నిట్టిరూపుతోన్.

(8) సాంగు జయపాలుఁడు జంగలారాగం - రూపకము.

1 ఛీఛీ కులపాంసనీ। పతి। జెండినావాకో। నీచు మేదరికై దు
ర్నీతి బూనెదే॥ ఛీఛీ॥

2 గౌరవరాజకులాంబుధి। గరళముభంగి। మారణకారణనై జన్మం
బుగాంచితే॥ ఛీఛీకుల॥

3 నీకతనరాజవంశ నీతిమాసెనే। లోకము నీయపయశము నింగోల
మయ్యెనే॥ ఛీఛీకుల॥

(చచ్చిపడియున్నజయంతునిజూచి) హా! కులటా! నేనురాకము
నుపేయంతంబు నొందించితివా. ఛీ! పాంసురాలా! ఎంతక్రూరకృత్యంబు

గావించితివి! నీచకులుండగు మేదరింగూడి సౌఖ్యంబులందఁదలంచి యిట్టి క్రూర కార్యం బాచరించితివా. ఈపనినీవు జేయుచుండ నెవ్వరుఁజూడరని తలంచితివి కాని యంతరిక్షచరులగు సూర్యచంద్రాదులకెఱుక లేనిదిప్రపంచంబునందుండునా. ఓసీ! పాపాత్మురాలా! తుచ్ఛంబగు నిహలోక సౌఖ్యంబులకాసించి యెంతదుష్కార్యంబొనరించితివి. ఈపాపమునీకెన్ని జన్మంబులకైననుబోవునా. నీవుబుట్టుటం జేసివంశంబునకుఁగూడ నపకీర్తి వచ్చినదే. ఒక్కొక్క సమయంబునందుఁగటికివానికినైనను గొఱ్ఱెఁగోయుటకుఁ జేయిరాకుండును అట్టియెడ దైవసమానుఁడగు ప్రాణనాథునికంఠము తరుగుటకు నీచేతులెట్లాడెనోకదా. అవును మోహమే చేతు డించును. కరకుతుఱకగర్భంబునఁ బుట్టుటకుమారుగా రాజవంశమున జన్మించితివిగాని. రాజపుత్రికాగుణంబులుమాత్రముకంచుకాగడఁబెట్టి వెదకినను గానరావు. జారిణివై ప్రాణేశ్వరునిఁ జంపిననిన్ను ముక్కముక్కలుగాఁ జెక్కినను పాపంబు సంభవింపదు. (జయంతునిజూచి)

తే. గీ. అనుఁగుసఖుడ! కులట భార్య ౹ హస్తమందు
బ్రాణముంబాసిపోతివే ౹ పరమమిత్ర
నన్ను విడనాడి కృపలేక, ౹ యన్న ! నిన్ను
గానఁజాలనైతిని కాల ౹ కర్మగతిని.

హా! మిత్రశేఖరా! మనస్నేహాభంగ మెంతచేసినది. నీస్నేహము వీడినప్పుడే బ్రతుకుట దుర్లభంబనితోచిన నాకు నీవుస్వర్గపురంబునకేగుట కనులారాజూచి ప్రాణములతోనిల్వగలనా? అయ్యో! నన్ను మఱచిపోతివా. నేనెంత బ్రతిమాలుకొన్నను నావాక్యంబుల నాలింపక నన్ను ద్రోసిపుచ్చితివి. అయ్యో! నాగతి కేమనిపగతు, నీవులేని యీజన్మము నా కేల? అతిమృదువైన నీకంఠము కులటయగునీభార్యనఱకుచుండ నీవెట్లోర్చితివోకదా.

ప్రభా—(తనలో) ఈతఁడెవ్వఁడో తెలియకుండెను. ఇప్పుడు నేను మాటాడక యూరకుంటినేని యేముప్పు వాటిల్లును, నాప్రభు నొక్క చిత్రమును జన్ని యీతనిని రాజభటుల కప్పగించెదను. (ప్రకాశముగా) ఓహో! రాజభటులారా! ఎవ్వఁడో యొక్క దుర్మార్గుండు భీతిలేక నాసౌధమును జొచ్చి నిదురించుచున్న నాభర్తను జంపుచున్నాఁడు. సత్వరంబుగ వచ్చి రక్షింపుఁడు రక్షింపుఁడు.

(అని బిగ్గరగాఁ గేకలు వేయుచున్నది.)

[అంత నిరువురు రాజభటులు ప్రవేశించుచున్నారు.]

రాజభటులు—(తొందరతో) ఏఁడీ! ఆతఁడెచ్చఁడు.

ప్రభా—అతఁడే. ఆతఁడే.

జయపా—(స్వగతము) ఆహా! కాంతలెంతకైనను జాలుదురు. ఈటక్కులాడి యెంతమాయ పన్నినది. అక్కటా! యిప్పుడు నేనేమి చేయుదు (ఆలోచించి) చేయున దేమున్నది. ఎట్టియవస్థలు ప్రాప్తించునో వానినన్నిటిని ననుభవించుటకు సంసిద్ధుఁడనై యుండుటయే కర్తవ్యము. (ప్రకాశముగా) రాజభటులారా! మీరాలోచింప నవసరము లేదు. ఈరాజనందనుని వధించిన దుర్మార్గుఁడను నేనె నన్ను మీరిచ్చవచ్చినట్లు చేయవచ్చును.

రాజభ—రమ్ము. నిన్ను మేమిప్పుడు కారాగృహంబునఁబడవైచి తెల్లవారినపిదప రాజుగారి సన్నిధిఁ బెట్టెదము. (అని జయపాలుని కారాగృహంబునకు దోడ్కొనిపోవుచున్నారు.)

ప్రభా—ఇప్పటికి నాహృదయము చల్లఁబడినది.

(నిష్క్రమించుచున్నది)

ఇది ద్వితీయాంకము.

సంగీత జయంత జయపాలము.

తృతీయాంకము.

[కారాగృహము.]

జయపా.—(తనలో) కట్టా! తుదకు నాయవస్థయిట్లుగాఁ బరిణమించినది

(౪) పాట—జయపాలుఁడు సింధుకమాచి, ఆట - పామగయే.

౧ హావిధి చైదములు । ఆశ్చర్యములు॥ హావిధిచై॥
పున్నెముసకునే । బోవ పాపమెదురయ్యె । యెన్నరాని । బన్నమందితి॥ హావిధి॥

౨ సతులమాటలనే । సత్యమంగురు ధాత్రి । అసృతము కాపురుషులాడిన మాటలు॥ హావిధి॥

దీనికంతకును వగవనుగాని మిత్రుని మరణంబునకు మాత్రము వగచుచుంటిని. (ప్రభావతినుద్దేశించి) హా! చపలచిత్తా! జారిణీ! గోముఖవ్యాఘ్రమా! ఎంతటిదానివే. రాజభటులకడ నెట్టిమాయ బన్ని నన్ను కారాగారనివాసునిగాఁ జేసితివి. ఆసమయంబునకుఁ దప్పించుకొనుటయే ప్రధానంబని తలంచితివి గాని నెమ్మదిమీఁద సత్యము బయలుపడునని యెఱుంగ లేకపోతివి, నిరతంబును జయంతునిగలిసి చరియించు నేనిప్పుడొంటిగ నాతనిని స్వర్గంబునకుఁబంపి సంచరించుచుంటినిగదా నందనోద్యానంబులందు విహరించు నేనిప్పుడె కారాగృహంబునందు విహరించుచుంటిని. అవును. పురాకృతప్రారబ్ధ మనుభవింపక తీరునా.

వీరసేనుఁడు.—(ప్రవేశించి) కారాగృహంబునందున్న సన్యాసి జయంతుని నర్ధరాత్రియందు వధించెనని తేఁబడిన నేరమును మాతండ్రి

గారు విచారణసేయఁబోగా నేను వారినివారించి యందలి నిజంబు నా రసెదను గావున మూఁడుదినంబు లందుకు గడువీయుఁడని కోరఁగా వా రందులకు సమ్మతించిరికదా. (ఆలోచించి) ఆసన్యాసియేమి? అర్ధరాత్రి యందు నిర్భీతిత్రో రాజపుత్రికాసౌధంబుజొచ్చి జయంతుని వధియుం చుటేమి. ఇది నాకు మిక్కిలి యనుమానముగనున్నది. కావున నిందలి నిజమైనయుదంతం బీసన్యాసి నేకనుఁగొనవలెను. (సన్యాసినిసమీపించి)

తే. గీ. నీదురూపంబుజూడ ము ॥ నీంద్రభాతి
గానుపించుచునుండెను ॥ కరుణలేక
చెఱను బడవైచె నెవ్వఁడు ॥ చెప్పుమయ్య
సంతసంబునుగూర్తు ని ॥ స్వాంతమునకు.

జయపా—

తే. గీ. నీవు వచియించినట్టుల ॥ నేను మునినె
కాని నాకుపురాకృత ॥ కర్మవశము
చేతఁ బొందఁగాఁగలిగితి ॥ జెఱను; నేమి
పల్కుటకు నోరురాదయ్యె ॥ భవ్యచరిత.

అయ్యా! నాయందుఁ గృపాంతరంగుడవై నా క్షేమమాలింప నెంచిన భవదీయనామం బెద్దియో తెలిపి నన్నానందపఱచెదవా?

వీర—ఓయీ! నేనెవ్వరినో కనుఁగొనలేకుంటివా. ఇప్పట్టణాం బేలుమహీపతికి నాత్మజుండనగు వీరసేనుఁడ.

జయపా—రాజకుమారా! అట్లు బుసచో నంతయుఁదెలిసియుం డియు నడిగెద వేల? నీసోదరీ సౌధంబు నర్ధరాత్రియందుఁజొచ్చియామె భర్తను జంపితినని నన్ను జెఱసాలయందు వైచినసంగతి నీ వెఱింగి నది కాదా.

వీర—జయంతుని నీవు వధియించినది నిజంబేనా?

జయపా—నిజముగనుక నే నాకిట్టిశిక్ష విధింపఁబడినది.

వీర — ఆవలువుల కేమిలెమ్ము. నీవు సన్న్యాసి వేషధారుండవగు నొకక్షత్త్రియకుమారుఁడవని తెలియఁగాన్పించుచుంటివి. నీవేషము నేటికి ధరించితివో చెప్పుము. నీవృత్తాంతంబున భీతిజెంద నవసరము లేదు.

జయపా — అయ్యా! నానిజవర్తమానముతో నీకేమిపనియున్నది?

వీర — జయంతుని వధనుగూర్చి నాకనుమానము బుట్టుచున్నది. ఆకారణంబున నిన్నడుగుచుంటి సందియంబుండక వచింపుము.

జయపా — సందియ మేమున్నది? ఆతని వధించిన పాపాత్ముఁడను నేనే.

వీర — నీవు వచించిన వాక్యంబు నేను నమ్మజాలను. ఈసంగతి నిగూర్చి మాతండ్రిగారు విచారింపఁ దలచియుండఁగా, నిందలి నిజంబు నేను గనుఁగొనెదను గాన మూఁడుదినంబులు గడువీయుడనికోరితి. అందులకు వారు సమ్మతించిరి. ఆకారణంబున నేనిప్పు డిచ్చటకువచ్చితి. కావున నిందలి సత్యంబంతయు నీ వలనఁ దెలిసికొనవలెను.

జయపా — జరిగిపోయిన దానిని నీవు మరల బయలునకుఁ దేఁ దలఁచుచుంటివే. అనవసరముగ లేనిపోని శ్రమ యేలపడెదవు?

వీర — ఏమియు నెఱుఁగని నిన్నన్యాయముగఁ జెఱబడవైచి నందు కెంతయు విచారించుచున్నాఁడ.

జయపా — జయంతుని నేనువధింపలేదని నీకుఁదోఁచుచున్నదా?

వీర — నిస్సందేహముగ.

జయపా — ఎవరు వధించిరని నీకుఁ దోఁచుచున్నది?

వీర — స్త్రీలు కడుసాహసులు కదా. ఎప్పటికెట్టిమాయ బన్నుఁ గలరో యెవ్వ రెఱుంగుదురు?

జయపా — రాజకుమారా! నీబుద్ధికి సంతసించితి. ఇందలి నిజంబు నీకు రేపురాత్రి నాకడ కరుదెంచిన యా రేయియంతయు నాతో నుంటివేని తెలియఁజేసెదను పొమ్ము. (నిష్క్రమించుచున్నారు.)

రంగము—ప్రభావతిసౌధము.

[వీరసేనుఁడు, జయపాలుఁడు ప్రవేశించుచున్నారు.]

వీర—నన్నిక్కడకుఁ గొనితెచ్చితివేల? ఇదియా ప్రభావతిసౌధమే.

జయ—చిత్రమగు నాటకంబంతయు నీస్థలంబునుండియే నీవు వీక్షించెదవుగాక. నేజెప్పినట్టుమాత్రము చేయుచుండుము. సమస్తమును నీకు విశదము కాఁగలదు. మనమీ యరుగుమూలను పరుండియుందము. పిమ్మట నేమగునో చూచుచుండుము.

వీర—నీవు చెప్పినయట్లే చేయుదము.

[అంత నిరువురు అరుగుపైఁ బండుకొనుచున్నారు.]

(అంత తలుపు చప్పుడు వినవచ్చుచున్నది)

వీర—ఓయీ! తలుపుచప్పుడు వినవచ్చుచున్నది. ఎవరైనను మనలఁ జూచి యామవాలు పట్టరుకదా.

జయ—మనల నెవ్వరును నేమియు ననరు. నీవు చూచుచు మాటలాడక యూరకుండుము.

ప్రభావతి—(తలుపు దీసికొని రాజవీథిలోనికివచ్చి) ఇంక నేను మేదరిగృహంబున కేఁగ సత్వరంబుగ బోవలెను. (నడచుచున్నది)

వీర—(జయపాలునితో) ఏమీ! ఆశ్చర్యముగనున్నది. ఈమె నాసోదరియే. ఈయర్ధరాత్రంబున నెక్కడి కేఁగుచుండెనోకదా! కనుఁగొందునా!

జయ—నీవేమియుఁ జేయఁగూడదని చెప్పియుంటిని కదా. అట్లైనఁ జేసితివేని నే కారాగృహంబులోనికిఁ బోయెదను.

వీర—ఏమియుఁ జేయను. నీయానతిప్రకారము వర్తించెదను. ఇంక నిప్పుడేమి చేయుదము?

జయ—ఇప్పుడు మనమీమెవెంట నీమెకుఁ గనఁబడకుండ నేఁగవలెను. తరువాత నీవే చూచెదవు.

(ఇద్దఱును ప్రభావతికి గనఁబడకుండ నడచుచున్నారు)

వీర—మిత్రమా! నామనంబంతయు డోలాయమాన మగుచున్నది. నాసోదరి నిర్భీతిగ నర్ధరాత్రంబున నొంటరిగ నింతదూరం బరుదెంచినది. ఇప్పుడు మేదరిగూడెము ప్రవేశించుచున్నాము. ఛీ! ఇక్కాంతయిక్కడికేలవచ్చుచుండెనోక దా! స్నేహితుడా! ఇంక సంశయింపక నీఖడ్గంబుచే నీమెను నఱికి వైతునా.

జయ—అదియే కదా వలదని చెప్పితిని. అట్లయినచో నాదారి నేఁబోయెద. నీయిచ్ఛవచ్చినట్లు చేసికొనుము.

వీర—మాట్లాడను. లేదు. లేదు.

[తెర లేచును.]

మే ద ర గృ హ ము.

వీర—ఆహా! ఏమిది! సిగ్గులేక నాసోదరి యీాతుచ్ఛుని గృహంబు బ్రవేశించుచున్నదే. మిత్రమా! నాకుఁ గోపం బాగకున్నది. ఈకరవాలంబుతో నాసోదరి శిరంబును ఖండించుదునా?

జయపా—మాటిమాటికి నీవిట్లు పలుకుదువని తెలిసియుండె నేని నేను నీతో రాకనేయుందును.

వీర—ఓయీా! స్నేహితుడా!

తే. గీ. క్షత్రియాన్వయమందున ♦ జన్మమంది
విమలకీర్తిపరుండైన ♦ పృథ్వీపతికిఁ
బుత్రినై; నీచు మేదరి ♦ పొందగోరె
నక్కటా చూచి సహియింప ♦ నగునెనాకు.

ఉ. స్త్రీవధ పాపమెంతయును ♦ జెందినఁ జెందఁగనిమ్ము నన్ను ధా
త్రీవిభుఁ డుగ్రమూని యురి ♦ దీసినఁ దీయఁగనిమ్ము నల్వురున్
ఛీ! వెలఁదిన్ వధించెనని ♦ చెప్పిన చెప్పకొనంగనిమ్ము; నే
నీవనితన్ వధింపకను ♦ నెంతయు నైపఁగజాల మిత్రమా !

ఆహా! స్త్రీలమాయ! "చేసెడివి మాఘస్నానములు. దూరెడివి దొమ్మరిగుడిసెలు." అనునార్యోక్తి యీఖండాలియందుఁ గనఁబట్టుచున్నది.

జయపా—నాయిచ్చవచ్చినయట్లు నీవు వర్తించెదవా! లేక నన్నుఁగారాగృహంబునకుఁ బొమ్మని యాజ్ఞయిత్తువా?

వీర—సఖుఁడా! నాసోదరి నంకనులయెదుట నిట్టిదుష్కార్యం బొనర్చుచుండఁగా నెట్లూరకొనుమని చెప్పగలిగితివి? ఇట్టిదుశ్చారిత్రలను బ్రపంచకంబున బ్రతుకనిచ్చినచో వంశంబునకెల్ల దుర్యశంబు సంభవింపదా.

(10) సాంగు—వీరసేనుఁడు శుద్ధబంగాళా - త్రిశ్రజాతి.

1 కటకటకర్ణక । ఘోరపువాక్యము । లెటువినిసహియింతుఁ ॥
అసులతో ॥
సోదరినీచుని మేదరిగూడుట । చూడగలిగెఘనశోకముహెచ్చెను ॥ కట

2 తలవంపులునాకు । గలిగెనేమిసేతు । నిలచరియింపగ । సింతయు
సైపను ॥

3 యీగతినాపది । యెట్టికార్యమైన సేయగనోపునె । చింతలన
య్యెను ॥ కటకట ॥

జయపా—ఇప్పుడు నీవింతతొందరపడితివేని జయంతునివధను గూర్చి నీకు నిజంబెట్లు తెలియును. కావున నేమియు మాటలాడక నీ చాటునడాఁగి నీసోదరియు మేదరియుఁ జెప్పుకొనుపలుకుల నాలింపుము.

వీర—నీవు చెప్పినట్లే కావించెదను.

[వెంకఁడు—ప్రభావతి ప్రవేశించుచున్నారు.]

వెంక—ఆ ఏంటీ! ఆపనికా జేసి వచ్చేసినావా? అమ్మగారో! సో పేయేశావా!

ప్రభా—అందుకు సందియమేమి?

SHA NILA MPALLY, HY

వెంక — ఏలా సేశావో నాకు సెప్పుమా; యీమాట యింటేనా గుండెకాయలు మెడనులిమిన కోడిపిల్లలాగ కొట్టుకుంటున్నాది.

ప్రభా — మొన్న రేయి సెయొద్దనుండి ఖడ్గముతీసికొనిపోయి, నిదురించుచున్న నాభర్తకంఠంబు ఖండించితిని. ఇంతలో నెక్కడినుండియో యొకసన్యాసివేషధరుండు వచ్చిభర్తనింకను జంపలేదనితలంచి వలదు వలదని పలికెను. పదపడి కొంతసేపటికి నానాథుండు చచ్చిపడియుంట వీక్షించి నన్ననేక దుర్భాషలం బలికెను.

వెంక — ఓరిబాబో! కొంపముంచావా యేంటి! యీయేకాంతం బయలుపడలేదుగందా: నాపాణాలుకొట్టుకుంటూవుండాయి.

ప్రభా — నేనంత పిచ్చిదాన ననుకొంటివా యేమి? ఆసన్యాసి నన్నట్లు దూషించునప్పుడు నాకేమియుందోచక నామనంబు డోలాయమానమై నారహస్యము బయలుపడునేమోయని భీతిజెంది యొక చిత్రిమగు మాయం బన్నితిని.

వెంక — ఆ! మాయేపన్నేశావు? ఏంసేశావు? ఆలాంటిహాంత కాదివి కనుకనే యిందుకుసిద్ధపడ్డావు. ఆజాయినే జరిగింది సెప్పుమా.

జయపా — (వీరసేను జనలోకించి) రాజకుమారా! సావధానచిత్తుండవై వారిసంభాషణ నాలకింపుచుండుము.

ప్రభా — అప్పుడునేను ధైర్యమునుబూని "ఓ రాజభటులారా! నాభర్త నిదురించుచుండఁగా నెవఁడో యొక్కదుర్మార్గుఁడు నాయంతఃపురంబుఁజొచ్చి యతనిని వధించుచున్నాఁడు. తక్షణంబచనుదెంచి యతనిని రక్షింపుఁ" డని బిగ్గఱగాఁ గేకలు వెట్టితి.

వీరసే — ఆహా! ఏంతదారుణ మెంతదారుణము.

తే. గీ. జారునింగూడ భర్తను జంపి; భీతి
లేక మానేర మక్కటా లేమమోపె

మఱియొకరి పైన; మాయాప్రపంచమందు
నింక నెట్టివారుండిరో యెంచిచూడ.

ఓసీ ! మాయలాడీ ! ప్రభావతీ !

సీ. చిన్నారి పొన్నారి చిఱుతపాపనటంచు
దలపోసె; నీరీతిఁ దలపలేదు
సుగుణపుం బేటివై శోభిల్లుదువటంచు
దలపోసె; నీరీతిఁ దలపలేదు
పతిసేవ జేయుచుఁ బరిఢవిల్లుదువంచు
దలపోసె; నీరీతిఁ దలఁపలేదు
దివ్యమౌకీర్తిని దెత్తువటంచును
దలపోసె; నీరీతిఁ దలఁపలేదు

తే. గీ. కులటవై యిట్లు వీనితోఁ గుతలమందు
సంచరించెదవంచును నంచితముగ
దలఁపగాలేదు నిరతంబు, తండ్రి; దుర్గు
ణంపు పేటివౌదంచు నాతిమిన్న.

(ఇంచుక యూరకుండి) ఆహా ! స్త్రీ లెంతమాయలాండ్రు.

తే. గీ. లజ్జవిడనాడి విటకాండ్ర పజ్జజేరి
పైకిశ్రీరంగనీతులఁ బలుకుచుండు
తరుణులఁ బతివ్రతలటంచు దలఁచుకంటె
మోసమొండు గానఁబడదు భూమియందు.

జయపా——రాజనందనా ? వింటివా ! జయంత వధయందలి సత్యము.

వీరసే——ఏమియుఁ బల్కుటకు నోరాడకున్నది. ఈ దుశ్చారిత్ర యెంతపని గావించెను. భర్తనుదాను స్వయముగా వధించి, వారించుటకు నేఁగిన నిన్నుఁ గారాగారనివాసునిగాఁ జేసెనుగదా.. అక్కటా !

ఎంతఘోరమగునూయ బన్నినది. కుతంత్రిమూ! ఇంకనీవు నన్ను వారింపకుము. ఇట్టిదుష్కార్యం బాచరించుచు, వంశమున కపకీర్తి దెచ్చుచున్న యీపరమ దౌర్భాగ్యురాలిని నాకరవాలంబున ఖండించి కృతార్థుఁడనయ్యెద. (ప్రభావతిపై కేఁగనెంచుచున్నాఁడు.)

జయపా—నీవట్టి కార్యమును జేయుట మంచిది కాదుసుమీ.

వీరసే—అట్లయినచో నీప్రకార మాచరించెద. (అని రాజభటులను గట్టిగాఁబిలుచుచున్నాఁడు.)

వెంక—(ప్రభావతినిజూచి) అదిగో ఏదో కొంపమునుఁచాపు అల్లరియేదోవినబడుచున్నాది. నాకాళ్ళువడకుచున్నాయి నాపాణాలిమీదికొచ్చేసిందికాబోలురా బాబు. యెప్పుడీలాటి సంసారిఘాతలకి పోరాదురా బాబు.

ప్రభా—నాశరీరంబంతయుఁ గంపమెత్తుచున్నది. అదుగో! యెవ్వరో యిరువురుపురుషులాచాయ నిలబడియున్నారు. (పరికించి) అమ్మయో! ఇంకనేమున్నది. ఎవ్వరోయనుకొంటిని. నాసోదరుండగు వీరసేనుఁడును, మొన్న రేయి నాభర్తను వధించునప్పుడు వారింపవచ్చిన సన్యాసియు. అయ్యో! మనగుట్టు బయలుపడినది. ఇంకమన కేమిదిక్కు. ఇప్పుడెందుబోఁగలము. అక్కటా! ముప్పువచ్చినది.

[రాజభటులు ప్రవేశించుచున్నాఁరు.]

రాజభ—ఎవరు మనలఁబిల్చినది. (అని ముందున్న వీరసేనునింజూచి సమీపించి) మహారాజకుమారా! ఏమిసెలవు?

వీరసే—రాజభటులారా! ఆమేదరిగృహంబుననున్న కాంతామణిని, నామేదరిని దక్షిణంబ కారాగృహవాసులుగాఁ జేయుడు. ఇది యే యాజ్ఞ.

(రాజభటులు, ప్రభావతిని మేదరిని గారాగృహంబునకుఁ దీసికొనిపోవుచున్నారు.)

రంగము:—రాజసభ.

[చిత్రకేతుఁడు, వీరసేనుఁడు, జయవర్మ, ప్రవేశించుచున్నారు.]

చిత్ర—కుమారా! వీరసేనా! అర్ధరాత్రంబునందుఁ గుమారి సౌధంబుఁజొచ్చి జయంతునిఁజంపిన యాసన్యాసింగూర్చి విచారింపనెంచిన దినంబు నేఁడేకదా. ఆనేరంబునందలి సత్యాసత్యంబు లరయుటకు మూఁడుదినంబులు నీవు గడువడిగితివి. నీవేమియాలోచించితివి ?

వీర—ఆలోచించుటకేమున్నది. అంతయుసిద్ధమయ్యేయున్నది. (ప్రక్కందిరిగి) సేవకా !

సేవ—(ప్రవేశించి) ఏమిసెలవు ?

వీర—నీవు కారాగృహంబునకేఁగి యక్కడి రక్షకభటులతో నిన్న రేయి కారాగార నివాసులుగాఁ జేయఁబడిన కాంతను, పురుషుని నదివరకున్న సన్యాసిని దోడ్కొనిరమ్మని రాజుగారియాజ్ఞగాఁ దెలిపి రమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు.)

చిత్ర—వీరసేనా ? నిన్న రేయి, కారాగారనివాసులుగాఁజేయబడినపురుషుఁడును, గాంతయు నెవ్వరు ?

వీర—తండ్రీ ! అదియంతయుఁ దమకింకొక తృటికాలంబులో విశదముకాఁగలదు. ఇంతలో నేనువచించి తమచిత్తంబునకుసంతాపంబు జేర్పనేల ?

చిత్ర—ఇదివరకే వ్యాకులపడుచున్న నాకు మరింత సంతాపంబు గలుగునా ?

వీర—తమకే కాదు. ఈజయంతునివధమనకుటుంబమునకంతకు సంతాపము గలుగఁజేయుచున్నది. సంతాపమేకాక మన రాజవంశంబునకెల్ల దుర్యశంబు దెచ్చినది.

చిత్ర—నందనా ! అదియెంచుక నాకుఁ దెలుపరాదా ?

వీర—అదిగో నేరస్థులను భటులు తోడి తెచ్చుచున్నారు. సమస్తమును మనకిప్పుడే తెలియఁగలదు.

[సన్యాసవేషధరుఁడగు జయపాలుఁడు, ప్రభావతి, మేదరి వెంకడు వెంటరా రాజభటులు ప్రవేశించుచున్నారు.]

చిత్ర—పుత్రికా! ఆమె మన ప్రభావతియే కదా. లేక నాకట్లు తోఁచుచున్నదా. కాకున్న చోసదా స్వప్నమునుంటినా, కలగాంచుచుంటినా.

వీర—తండ్రీ! నీవు జాగ్రదవస్థయందే యుంటివి. ఆమె నా సోదరియు, నీపుత్రికయు నగు ప్రభావతియే. అందుకు సందియం బేమియు లేదు.

చిత్ర—కుమారా! నామనంబంతయుఁ గలతజెందుచున్నది. ఇదియంతయు వింతగాఁ గన్పడుచున్నది.

వీర—జనకా! ఈకలికాలంబున వింతలకేమికొదువ. ఇంకమనము ప్రస్తుతాంశమునుగూర్చి విచారింతము. దేవరవారు నాసోదరిని, నీమేదరివిగా రాగృహవాసులగుటకుఁ గారణంబడిగి తెలిసికొనుఁడు.

ప్రభా—(తలవంచి కన్నీరు నించుచున్నది.)

చిత్ర—(ప్రభావతి నవలోకించి) కుమారీ! ప్రభావతీ! ఏమిది! ఆశ్చర్యముగా నున్నది. నీవిట్లేతెంచుట కేమికతము?

వీర—అమ్మాయీ! కన్నీరుఁ నించెదవేల? పురాకృతప్రారబ్ధకారణంబున నిట్టివి సంప్రాప్తించుచుండును. గుట్టుబయలెక్కినది. ఈ రాజసభయందు నీవు చెప్పకపోయినను సత్యాసత్యములు విచారణమీఁదఁ దెలియకమానవు. కావున చింతింపక నిజము దెలుపుము.

చిత్ర—(స్వగతము) సిందుసభయం దెట్టిది వినవచ్చునో. ఏమినగుబాట్లు రానున్నవో ఇదియంతయు వీక్షింపగా నాకుఁ జిత్రముగఁ గన్పట్టుచున్నది. (ప్రకాశముగా) ప్రభావతీ! నీసోదరుని పలుకులకుఁ బత్యుత్తరంబిమ్ము.

ప్రభా——తండ్రీ! చెప్పుటకేమున్నది. ఇది నాకర్మవ్రాత యిట్లు చ్చుటకీడ్చుకొనివచ్చినది. ఇంతకంటె నేనేమియుం జెప్పలేను, (తనలో) అయ్యో! నాకింక నేమి తెరవు. ఇప్పుడెవ్వరిం జేరుదు. అక్కటా! ఈరహస్యము నాసోదరునకే తెలియవలెనా; తెలిసెబో యతం డూరకుండక మమ్ముగారాగృహంబునం బడ వేయ నేల? ఇప్పుడీరహస్యమునిండుకొలువున బయలుపడక మానదుకదా. చేతులారా దెచ్చిపెట్టుకొంటిని.

వీర——ఓరీ! మేదరీ! రాజభటులు నిన్ను జెరసాలయం దేల త్రోసిరి?

వెంక——మారాజా! నాక త్రిత్తోడు. నోనేపాపమెరుంగను ఒట్టి పున్నాన్ని నన్ను రాచలెంకలుకట్టుకొని పోయిబందెలో యేసినారు బాబు.

వీర——పాపము! ఏమియు నెఱుంగని నిన్న న్యాయముగం బడ వేసిరిగా! (జయపాలుని దిలకించి) తపోధనునిబోలియున్న నీకుంగూడం గారాగృహవ్రాతయే పట్టినదా.

జయపా——రాజనందనా! దేవరహరి సోదరియగు నీప్రభావతి సౌధం బర్ధరాత్రంబునం జొచ్చి యీమొభతఁ-నువధించి నందులకునన్నుం గారాగృహాబద్ధుని గావించిరి.

వీర——నీవు నిజముగా జయంతుని వధించితివా లేవా?

జయపా——ఆసంగతి నాకును భగవంతునకుం దెలియును. ఆతని వధించితినను నేరము మాత్రము నాపై మోపబడెను.

వీర——ఆవధయందలి సత్యమును నీవు వెల్లడిపఱచెదవా?

జయ——దేవా! మీ రెట్టిదండన విధించినను సంతసముగ సమ్మతించి యనుభవించెదనుగాని యీనీచమగు నోటితో నందలిసత్యమును మాత్రము నాయంతట నేను వెల్లడింపంజాల. మహారాజకుమారా! నన్ను మన్నింపుము.

వీర——(మేదరిని విలోకించి) ఓరీ! నీవింక నసత్యము పలుకక

యథార్థమంతయు నెఱిగింపుము. అట్లెఱింగింప వేని నీవు మరణదండన కుం బాలుగావలసి యుందువు.

వెంక—(తనలో) అయ్యాబాబో! ఇపుడు నిజమాడకతప్పదు. నాపాణంమీదికొచ్చేసింది. ఏలరాకపోతుంది. ఎక్కడో అంతప్పురాల్లో నిరాచోరి పిల్లేల ఎనుఖ్ఖుచీరి మూసివాయింపం సేటలల్లుకొని పొట్టోసుకొను తాగుబోతు మేదరిముండాకొడుకును నేనేడసరచా లేడ! హాయ్యో ఆపాడుకోరికనా కేలపుట్టాల: అన్నా నాబుద్ధియెంతగడ్డితిందో! అచ్చంగా పాలవంటి రాచకులానికి పందిపాలుకలిపేసానుగందా! యీలాట్టిబుద్ధిలేనిపని చేసినానాపాణం మీదికేలరాదు యేంసేయను సరే యేంసేయను యీవీరసేనరాచాయనకు అంతానిజం తెలిసింది నేదాచేనదాగదు యికేంపయోజనంలేదునామూలానయీరాచోరిపిల్ల పాణాలుకూడా పోతాయిరాబాబు ఏంసేయను (ప్రకాశము) మారాజారచ్చించండి బాబూరచ్చించండి యింకమీ కాడ అబద్దంసెప్పను ఆమీదదేవరోరికటాచ్చం నాపున్నెం నన్ను మీ రేలాసిచ్చించినాసరే నేసిద్దంగావుండాను యీపె బావతిగారికి నాకును రెండేళ్ళనుంచి చేరికలున్నాయిబాబు.

చిత్ర—(స్వగతము) ఇట్టికర్ణకఠోరమగువార్త వినినంతనె నా హృదయంబు బగులకున్నదికదా. ఆ విధాత నాహృదయంబుపాషాణంబుతో నిర్మించియుండనోపు. ఉత్తమక్షత్రియవంశ సంజాతయగునాపుత్రికకును, నీచకులుండగు నీమేదరికిని రెండువత్సరములనుండి మైత్రికలందట ఛీ! ఎంతమాట వింటిని. "యాదవకులంబున ముసలముబుట్టెన" దన్నట్లు, మారాచవంశమున కులటయగు నాకుమారి జన్మించెను. ఇప్పుడు నేనేమని విచారింతు.

తే. గీ. పందువంటి కులంబెల్లఁ బట్టి భస్మమయ్యె
సంభవంబయ్యె గడుదుర్యశంబు; నవ్వ

నయ్యో భూనాథులెల్లరు నకట; కులట
యాకుమారిక జన్మంబు నందుకతన.

(11) సాంగు—చిత్రసేనుడు అఠాణా-రూపకము.

1 ఎంతఘోరకార్యము । హా౯ంతకారిపుత్రిచేసె॥ యెంత॥ నీచుని
మే దరిగలయుచు । కాంతుగొంతుగోసెపుత్రి॥ ఎంత॥
2 పాలబోలురాచకులము । పాడుచేసెతుచ్ఛవెనసి । ఏలీలనుసహి
యించెద । యిట్టిపాపకార్యమువిని॥ ఎంత॥
3 ఏమిసేతునెందుబోత్తు । నిట్టిదుశ్చరిత్రగాంచి। యీమహి తలయె
త్తి బ్రతుక । యెంతయుసహింపగలనె॥ ఎంత॥

అక్కటా! ఇంకనలువురిలోఁ దలయెత్తి మెలఁగ నేతుఁనా ?

వీర—(రాజును విలోకించి) తండ్రి! విచారించుచుంటిరేల ?

చిత్ర—కుమారా ! ఏమున్నది. ఎన్నఁడును దలవఁయుండని యపకీర్తిఁవచ్చినందుకుఁ జింతిల్లుచున్నాఁడ.

వీర—రాజేంద్రా! చింతపడినందువలన లాభంబులేదు. ఇంక మనము ముందు వినబోవుసంగతులు హృదయాని ర్భేదకంబులై యొప్పు చుండును. కావున ధైర్యమునుబూని చిత్తగింపుడు. (మేదరిం జూచి) ఓసీ ! తరువాతసంగతిం జెప్పుము.

మేద—బాబూ! యీమెనాగుడిసికాడికి పతీదినానానడిరేయివచ్చే అలవాటుండేది మాంరాజా ఆబిడమగడొచ్చిన దినాన రేత్రికూడా నాను కాంకాడికొచ్చేసింది. ఏమియింతజాలం సేసావని అడిగాను సామి నేడు నాథర్తవచ్చేశాడుఆతడున్న మనకూటాలకు బంగం ఒస్తుంది సీకత్తినా చేతికిస్తే నామగడు నిద్దరపోతుండగా సంపేసివస్తాను అనిసెప్పి యీయమ్మోరు నాసేతికత్తిపుచ్చుకొనిపోయింది మాంరాజా అప్పుడు నేనొద్దనేసెప్పినాను కానినామాట యినకఆలాసేసింది యేలికా.

చిత్ర—(స్వగతము) ఆహా! స్త్రీలెంతకైనను జాలుదురు.

తే గీ. మంచివారికరణిఁగాను ౯ పించుచుందు
రెన్నిమాయలో పన్నగా ౯ నెంచుచుందు
రమణులను గూడుచుండి శ్రీ ౯ రంగనీతు
లెన్నియో పల్కుచుందురు మ ౯ హినియందు.

స్త్రీచిత్తవృత్తిఁదెలియ నెవ్వరికిని దరంబుకాదుగదా. ఈజారి ణి విటకాని స్నేహము శాశ్వతంబనితలంచి భర్తను జంపదలచెనఁట. కటకటా! ఎంతదారుణము. (పుత్రికనుద్దేశించి,) హా! పుత్రీ! ప్రభావ తీ! ఉభయకులంబులకును కీర్తిదెచ్చి చంద్రమతీ ద్రౌపదీత్యాది కాంతా శిరోమణులు పోయిన తెరువున బోయి కీర్తిగాంచెదవని తలంచి తినిగాని యీరీతి దుశ్చారిత్రవై నావంగడంబునకెల్ల నపకీర్తిఁదెత్తువని దలంప లేదు. సద్గుణంబులు లేని పుత్రికలు పుట్టుట కడుపుచేటు గదా. ఇటు వంటి పాపాత్ములు పుట్టిననేమి గిట్టిననేమి?

వీర—(మేదరిని విలోకించి) తరువాత.

మేక—ఆజాయినీయమ్మ నాచేతికత్తెట్టికెళ్ళి మంచినిద్దర పోతుండగా మగని మెడనరుకుచుండంగా అ, అ, అగు అగు నరకొద్దని కేక వేస్తూ ఒకజోగివాడు అడ్డంకి పెట్టినాడంట అంతలోకే యీబిడనరికే సిందంట. ఆజాయినడ్డుకొన్న సన్యాసిగాడినిచూపి యీయమ్మభయప డి ఆచేటుపని ఆజోగాడిమీదికి తోసేయాలని రాజభటులార నామ గని నెవ్వడో చంపుసుండాడు బేగేఒచ్చిరచ్చించాల అని కేక లేసిందంట బటులా కేకలిని ఆజోగి యీతని కట్టుకుపోయినారని నిన్న రేయి యీ బిడనాతో సెప్పింది అంతేకాని నోనోసంగతి యెరుగను బాబు యీపా పానికి నాకత్తికూడ సాయపడ్డమాట సత్తెం ఆమీద పబువులసిత్తం యీదురుమారుగుని యీతాగుబోతు యెదవను మీరేమిసేసినమ సే యొచ్చు నాపాణాలు మీకిచ్చేసాను మీచిత్తంబాబు

ప్రభా—(తనలో) ఈమేదరి రహస్యంబంతయుఁ బూసగ్రుచ్చి

నట్లు వచించినాఁడు. ఇంక నేనెంతమాత్రమును మఱియొక తీరునఁ జెప్పి తప్పించుకొనుటకు మార్గము లేదు. ఇందుకు నేనొడంబడియే తీరవలయును. అక్కటా! పతులనువంచించి యుపపతులను జేరుటవలనఁగలిగెడు నష్టము నాకిప్పుడు కదా బోధపడినది.

వీర—(ప్రభావతినిజూచి) ప్రభావతీ! ఇందులనుగురించినీవేమి వచించెదవు. ఈతుచ్ఛుఁడు పలికినపలుకు లన్నియు నిజమేనా?

ప్రభా—(తనలో) ఈతనిపల్కుల కేమిప్రత్యుత్తరంబిత్తు? తలయెత్తిమాటాడఁగలనా! జీవంబులుదాల్చి భూమిపైబ్రతుకగలనా! (ఏమియు మాటలాడక యూరకొనియుండను.)

వీర—సోదరీ! నిరుత్తరం బంగీకారసూచకం బేకదా.

చిత్ర—(తనయునింజూచి) కుమారా! నేనింక సభాస్థానంబున నుండఁజాల. ఇందునీయిచ్ఛవచ్చినట్లు విచారించి నేరస్థులను శిక్షింపుము. ఈయధికారము నీకొసంగితి. (నిష్క్రమించుచున్నాఁడు.)

ప్రభా—సోదరా! నీవింకనన్ను గ్రుచ్చిగ్రుచ్చి యడుగనేల. సమస్తంబునునీకుఁ దెలిసియేయున్నది. పూర్వజన్మ పాపంబునం జేసి నేనిట్టి కార్యంబునకుఁ దొడంగి నిందపాలయితిని. దోషంబంతయు నాయదె కాని మేదరి దెంతమాత్రమును లేదు. ఇట్టి యకార్యంబాచరించి కులంబునకెల్ల నపకీర్తి దెచ్చితి. ఇంక నేనీజీవంబుల భరించి ధరాతలంబునఁ దలయెత్తి మెలంగజాల. కావున నాయందుఁ బరిపూర్ణకృపాంతరంగుడవై నీకరవాలంబుచే నాకంఠంబునఱికి పుణ్యముగట్టుకొమ్ము.

వీర—ప్రభావతీ! నీవుభర్తనుమోసగించి యుపపతిగూడినందులకు నీకంతశిక్ష విధించునంతటి యవసరముండదు కాని భర్తప్రాణంబులు తీసినందులకు మాత్రము నీప్రాణంబులు దీసితీరవలయును. నీయందుగలిగిన వాత్సల్యమును, కూర్మి, ప్రేమయుఁ ద్యజించి నీకిట్టిశిక్ష విధించుచున్నాఁడ. నీతల్లినిజూడఁ గోరికకలదేని యొకసారిజూచి నిప్రాణంబులు బాయుటకు సంసిద్ధవై యుండుము.

ప్రభా—సోదరా! ఇట్టియకార్యం బాచరించి నిందపాలయిన నేను నాజనని మొగం బేరీతి జూడగలుగుదు? అయినను నవమాసంబులు మోచినన్నుఁగని నానాకష్టంబులఁ బొంది పెంచిపెద్దదానిగఁజేసిన యామె నొకసారి దర్శించివచ్చెద ననుగ్రహింపుము.

వీర—(మేదరినిజూచి) ఓరీ! జయంతవధనుగూర్చి ప్రభావతిని బ్రోత్సాహపఱచినదినీవేయని మాకుఁదోఁచినది. కాని దోషంబుమాత్రము విశేషముగాప్రభావతియందున్నది. కావున నామెకు మరణశిక్షయు, నీకు నిజీవంబులున్నంతవఱకును గారాగారనివాసివై యుండునటులనుశిక్ష విధించితిని. (రాజభటులంజూచి) రాజభటులారా! ఈప్రభావతిం దోడ్కొనిమాజననిని దర్శింపఁజేసి పిమ్మట కింకరుల కప్పగించి యురితీయింపుడు. ఈమేదరిని గారాగృహనివాసునిగాఁ జేయుఁడు. ఇదే ముమ్మాటికి నాజ్ఞ.

(12) సాంగు—వెంకడు కాంభోజి-ఏకతాళము.

1 సంపుడయ్యానన్ను కూడబాబు। నాకొంపదీసిబందెలోన। కుళ్ళబెట్టిబోకుడయ్యా॥ సంపుడయ్యా॥

2 ఎల్లకాలమిట్టులుండజాల। మీపిల్లనాకుకొంపదీసెచాల। పిల్లలాకుదిక్కులేదు। యిల్లాలికూతలేదు। యెలాబ్రతుకువాడ। యేలీకష్టోప్రుడయ్యా॥ సంపుడయ్యా॥

3 బుద్ధిలేకపాడుపనిచేసితి। వేసుద్దులేలమిమ్ముదుఃఖపెట్టితి। హద్దుమీరియున్ననన్ను। గుద్దిసంపియేయరయ్యా। మొద్దులాటిబ్రతుకదేల। భూమిపాలసూడకయ్యా॥ సంపుడ॥

వెంక—(తనలో) ఓరిబాబు పుట్టిమునిగింది యీపాడుకట్టెలో పాణాలున్నంతకాలం చెరలోయేడవాలాట అయోదేముడా అంతకంటె సావేమేలుగందా (ప్రకాశము) మారాజా: కటాచ్చించి నాతలతీయించే యేాలనేనిసిచ్చపొందలేనుబాబు మీవంటిపబువులు యింతత

కుక్కపుసిచ్చ యేస్తారా బాబూ సిచ్చ మెచ్చించాల అన్నానాకూయి మీకేలయింటారు నేచేసిన పాపం అనుభవించొద్దా అయ్యో పెబావతీయెంత పనిచేసితివమ్మ కోతివంటినీచిత్తం సిక్కపెట్టలేక తాగుమోతులంజకొడుకును నన్నీగందంలోకి దింపి నాకొంపతీసావు నీపాణాలు తీసుకుంటున్నావు అయితేయేం లే నాకంటనీ వేమేలు యేమంటావానీకురుసిచ్చ యేసారు గనుక కట్టాలు తెలవు నోనంతేచు పాణాలు న్నంకాలం గబ్బిలప్పెంటవాసనతోనున్న బందిలో చచ్చినట్టుపడుండాల యిదంతకెంగాని ముండనాకొంపతీసుకొన్నాను ఓసీ యీరిపిల్లా! నేటితోనీకూనాకూ సరి నీమొగంనాకు కనబడకుండా ఆనాడునీ వెన్ని సెప్పావు మావాళ్ళ ఒద్దుసుమీ ఒద్దుసుమీ రాసారిపిల్ల స్నేహం ఒద్దుసుమీయని నాకెంతగడెట్టాలే నీమాటయినక యెదవనై కుక్కనై గాడిదనై పందినై పాలవంటిరాచకులం చెరిచినాకొంప తీసుకొన్నాను. నేనేకాదునావలెమంచిచెడ్డలాలోచించక పారుగోరి సంసారిపిల్లల కూడిన యెదవల అందరిగతియింతే. యిక్కడరాచసిచ్చచచ్చిన నాకుయముడుసిచ్చతప్పదు కలిసొచ్చిందికందా అనివాళ్ళెరక్క పాడుపని సేయగానేసరా! యిప్పుడు నాకొంపకూలిపోయింది నాకత్తిమూలపడింది నాపిల్లలు చిన్నోళ్ళు పనిపాటలు సేయలేరు నాయాలిసత్తిలేంది తడికలల్లునేర్పులేదు. ఆళ్ళెట్టుజీవిత్తారో తెలదుగందా ఓ లేవ్రుయీరిపిల్ల తిరిపమెత్తై నాపిల్లలనురచ్చించుకొనుము. కాని యీపెబావతిలాగ పాడుపనికిసిద్దంకాకుము. ఓరోరీపోకిరీలంజకొడకలార నాలాగులాతితెరవలబరిగి యిపత్తులపాలు కాకుడు ఓతల్లులార! నాలాటినీచోన్ని కూడి కామంచేతకన్నులు మూసుగొనిపోయిలంజలైతిరిగి యీపబావతిలాగ కాకమీమానం కాపాడుకోండి. దేవుడా యికనాబారం నీమీదేసాను ఆపైనినీచిత్తం.

(భటులు సంకెలలు దగిలించి తీసికొనిపోవుచున్నారు.)

(13) సాంగు—ప్రభావతి హామానాధూనాలనువరుస

1 హా । పాపీ । నైతీ । నాపతీజంపీ॥ హావాపీ॥ జారిణినైదు । శ్చారిణినైనం । పారముగూర్చి జేరముఘోసితి ॥ హా ॥

2 లాలితరాజకులంబు చెఱిపితినయ్యో । యేల । నాబ్రతు । కేలనాదుజన్మ॥ హాపాపి॥

3 జగతిపతివ్రతా । చరణముతో సాటి । లేదుకదా యెంచ లేవులకీ యెడ॥ హాపాపీ॥

ప్రభా—(స్వగతము) పతిభక్తికిమించినవస్తువీజగంబున లేదను సంగతి నామనంబున నిప్పుడునాటినది. ఏదియైనను ననుభవంబులోనికి వచ్చినగాని తెలియదు. తుచ్ఛసుఖంబునకాసించి మహాదుష్కార్యం బాచరించితి. ఈనామరణంబు లోకంబున సుదతులెవ్వరునునిట్టియకార్యము సేయకుండుటకై యుదాహరణమై యలరుఁగాక. ఆహా! ఎంత పాపంబుగట్టుకొంటి. భర్తనువధించిలోకనిందపాలైతి. జననీజనకులారా మీరునన్ను బెంచినందుకు సద్గుణంబులుకలదాననై వంశమునకుఁగీర్తి తేజాలనైతిని. నాపూరాలంబునమీకుఁగూడ నపకర్తివచ్చినది. నేనెటువంటిదాననైనను మీయందనురాగముమాత్రము లేకపోలేదు. నేఁటిదినంబుననే ప్రాణంబుల బాసిపోవుచుంటిని, ఇట్టికుమారిక గలిగెననియు నామెకుమరణదండన విధింపబడుటచేఁ జచ్చెననియుమాత్రము మనంబున నుంచుకొనుడు. కాంతామణులారా! పురాకృతప్రాబ్ధమునంజేసి నేనిట్టితుచ్ఛమగు దుష్కార్యం బాచరించి యిట్టిపాపంబు గట్టుకొంటి. మీరెల్లరును విద్యావతులై భర్తసేవయే మోక్షప్రదంబనితలంచుచు దుర్గుణంబులను దరిజేరనీయక పుట్టినింటికి మెట్టినింటికిని యశంబుగూర్పుడు. నేను పతివ్రతనుగాకపోయినను నాయనుభవంబునజేసి యిట్టియుపదేశంబిచ్చుచుంటి. భర్తసేవ విడనాడి జారిణినై సంచరించినందుకు ఫలం బనుభవించితిని.

వీర — రాజభటులారా! ఈమెను మాజననికడకుఁ గొనిపోయి యామెదర్శనంబు జేయించి మధ్యాహ్నంబున వధ్యభూమికింగొనిపోయి యురిదీయుఁడు.

(రాజభటులు ప్రభావతిని దోడ్కొనిపోవుచున్నారు.)

జయవర్మ — రాజకుమారా! కాలాతీతమైనది మనముగృహంబు నకుఁబోదమా.

వీర — మంత్రివర్యా! నీవేగుము. నేనీసన్యాసితోనించుక సంభాషించివచ్చెద.

(జయవర్మ నిష్క్రమించుచున్నాడు.)

వీర — సన్యాసివేషధరా! నీరూపంబుజూడ నీవొకసుక్షత్రియ వంశజుండవని తోఁచుచుండెనని నేనిదివఱకే నీతోననియుంటిని. ఇప్పు డైననుమనంబున శంకదక్కి నిజంబు వచింపఁగోరుచున్నాఁడ.

జయపా — రాజకుమారా! ఆసంగతియంతయు నేనువచింపరాదు. అందులకునన్ను క్షమింపుము. కొండొకకార్యార్థమై యీసన్యాసి వేషంబుధరించితిని. పూర్వజన్మంబున నెద్దియోయించుకపాపంబు జేసికొనుటంజేసి కారాగృహమునందుండుయోగము సంభవించినది. నీకృపవలన బంధవిముక్తుఁడనైతిని. ఇఁక నాకనుజ్ఞయిచ్చితివేని నేనేఁగెద.

వీర — ఓయీ! హితుఁడా! లోకంబున న్యాయాన్యాయంబులు గనిపెట్టుట మిగులకష్టముసుమా. ఏమియు నెఱుంగని నీకన్యాయముగఁ గారాగృహవాసంబు తటస్థించెనుగదా. అందులకు నీచిత్తంబెంత పరితాపమొందుచున్నదో.

జయపా — అందులకేనెంతమాత్రముచింతించుటలేదు. నాబ్రతుకుమాత్రము చింతలకాకరంబైయున్నది.

వీర — ఏమి; అట్లంటివి?

జయపా — మరేమియులేదు.

వీర — పోనిమ్ము. దానికేమిగాని నీనిజవర్తమానంబు దెలిపి నన్ను సంతసపెట్టెదవా?

జయపా — అయ్యా! అదిమాత్రము చెప్పనందుకు నన్ను క్షమింపుము.

వీర — నీవట్లనుచుండఁగా నేనేమి చెప్పఁగలను? నీకెద్దియేనియభీష్టంబుగలదేని జెప్పుము. దానిఁదీర్చెద.

జయపా — (స్వగతము) ప్రాణపదంబయినమిత్రుంఁడు గతించినాఁడు. ఇంక నాకేమి కావలయును? అతని యస్తికలనైనజూచి సంతసించుచుందును. కావున నవి యిప్పింపుమని కోరుదు. (ప్రకాశముగా) రాజనంధనా! నాకేమియునభీష్టంబు లేదు. కానిజయంతుని యస్థికలు మాత్రము నాకిప్పింపుము. నాకదియే పదివేలు.

వీర — ఇదియేకదా నీయభీష్టము. అట్లనే యిప్పించెద. ఇఁకనే బోయివచ్చెద. (నిష్క్రమించుచున్నాఁడు.)

జయపా — (తనలో) లోకంబునఁగల యంగనలందఱునుప్రభావతివలెనే చరించుచుందురా! మూఁడువత్సరములనుండి పుట్టినింటకడనే యున్న నాభార్యయు నిట్లుప్రవర్తించుచుండెనుగాఁబోలు. జయంతుని యస్తికలంగొని నాయత్తవారింటికేఁగి నాభార్యాగుణంబులఁ బరీక్షించెదఁగాక.

(నిష్క్రమించుచున్నాడు.)

ఇది తృతీయాంకము.

సంగీత జయంత జయపాలము.

చతుర్థాంకము.

కల్యాణపురము.

చా రు మ తి సౌ ధ ము.

[ప్రవేశము:—చారుమతియు, నర్మదయు]

చారు—చెలీ ! నాకంటె నీవు వయస్సునఁ జిన్నదానవయ్యును, భర్తృసేవాపరాయణురాలనగుటంజేసి పతివ్రతాధర్మంబుల నుగ్గడింపు మని కోరితివి. అందుకు నాడెందం బెంతయు నానందం బొందినది: నాకుఁ దెలిసినంతవఱకుఁ దెల్పెదను. సావధానచిత్తవై యాలింపుము.

(14) సాంగు—చారుమతి కాంభోజి—ఆది

1 పతిభక్తిసాటిలేదుగా । ఓ పణతీవసుధాపైని । పరిశీలింపగ॥ పతిభక్తిసాటి॥
నిరతంబుపతిసేవ । జరియించుసతులాకు । ధరణీదుస్తరగాఢ్యతతి యున్నదే॥ పతిభక్తి॥

2 సత్యాముగాసూర్య చంద్రులుదయుంపాక । వ్యత్యస్తమూచేయు బల్మిచేకూరు॥ పతిభక్తిసా॥

3 ఒక్కపతివ్రాత । యుర్వీతలంబెల్ల । జక్కాడచుబ్రోచుశక్తి జెలగు॥ పతిభక్తి॥

తే. గీ. క్రూరుఁడైన జారుండైనఁ గ్రూళుడైన
విటుఁడెయైనను మరి యవివేకియైన
దరుణి కాత్మనాథుఁడు సుమీ దైవసముడు
వానిసేవయె తలఁప సౌభాగ్యమతివ.

పతి యెట్టిదుర్మార్గుఁడైనను నాతనిని దైవంబువలె భజించెడి కాంతనే పతివ్రతారత్నంబని యందురు.

సీ. సకలసౌభాగ్యకా ॥ సారంబునకు రాజ
హంస తలంపఁగా ॥ నాత్మధవుఁడు
అంచితానంత సౌ ॥ ఖ్యాంబుధి నోలలాడఁ
బతికదా పూర్ణశ ॥ శాంకరుండు
సంతాపదావాగ్ని ॥ శాంతింప నిజభర్త
యేకదా ఘనవృష్టి ॥ జోకవాఁడు
సంసారమను మహా ॥ సాగరమ్మునదేల్చు
నౌకకు వరుఁడెకా ॥ నావికుండు

తే. గీ. సకలమంగళములు కూర్పఁ ॥ జాలువాఁడు
దలఁపగా ప్రాణనాథుఁడే ॥ తరుణికెప్పు
డింతవచియింపగా నేటి ॥ కెంచిచూడఁ
దోయజాక్షికి భర్తయే ॥ తోడునీడ.

సీ. దరిలేనిదుఃఖాబ్ధి ॥ దరియింపఁజేయఁగా
భర్తసేవకద చూ ॥ పట్టునావ
స్వర్గపురాంతర ॥ సౌధరాజమునెక్క
రమణుసేవయెకదా ॥ రాచబాట
సహధర్మచారిణీ ॥ సద్వ్రతమ్మునకెన్న
నాత్మనాథునిసేవ ॥ యాలవాల
మతిపాపసముదయా ॥ రణ్యాము జెక్కంగఁ
గోమలాంగునిసేవ ॥ కులిశధార

తే. గీ. సకలకార్యనిర్వాహక ॥ సాధనంబు
ప్రాణకాంతుని నిజపాద ॥ పద్మసేవ

యుచితానందమును గూర్చు నతివ కెపుడు
ప్రాణకాంతుని నిజపాద పద్మసేవ.

పతిమనం బెట్లుండునో యదికనుంగొని యాప్రకారము వర్తించుచు వారిగాథలాలించుచు, నతిథులను బూజించుచుఁ గాలంబుగడిపెడి కాంత పతివ్రతయనంబరఁగు. మఱియు సద్గుణంబులు గల వధూటి

తే. గీ. ఉన్నదానికి సంతృప్తి నొందుచుండు
నెల్లపూజలు సేయుచు నెగడుచుండు
నఖిల సాధ్వీజనైక హృ ద్యానవద్య
సుగుణగణనీయ యగుచుండు జగతియందు.

తే. గీ. అత్తమామలయందునఁ బత్తిగలిగి
మఱఁదలయెడ సతతమును సత్కరుణఁబూని
భృత్యజనముల నెపుడు కో పింపఁబోక
యుభయకులములకు సుకీర్తి యువిద తెచ్చు.

పరపురుషులు సోదరులుగను, పరులధనంబు దృణంబుగను, బరికించుచుండును. ప్రాణధవుని పదసేవాపరాయణురాలు ప్రాణహానికైనను నోర్చుఁగాని మానహాని కోర్వదు. పతిసేవ జేయఁదలంపని నాతికోతిగాని నాతిగాదు. ఒకత్రుటికాలంబైనను పతినెడబాయక యతఁడెన్ని యిడుమలఁ బడుచున్న నవియెల్లఁ దానును బడుచు యశంబునందవలయును. పతివ్రతభర్తకన్న ముందుగా నిద్రలేచి యతనిపాదంబులకు నమస్కరించి, యత్తమామల చిత్తంబు ననుసరించి, గృహకృత్యంబుల నెల్లదీర్చి స్నానంబాచరించి, చక్కని చేలంబుధరించి వంటకంబానర్చి యతిథులం బూజించును.

నర్మ——సఖీ! చారుమతీ! పతి పరదేశవాసుఁడైయుండెనేని సతి యేమి సేయవలయును?

చారు—(స్వగతము) ఆహా! ఈమె చక్కనిప్రశ్న యడిగినది. ఇందు కేమి ప్రత్యుత్తరంబిత్తు ఈప్రశ్న నాహృదయంబుఁ గలంచినది. చిరకాలంబునుండి నిజపాదాంబుజదర్శనంబీయని నానాథునిజ్ఞప్తికిదెచ్చుచున్నది. (ప్రకాశముగా) నర్మదా! సాధ్యమయినంతవఱకు భార్యయెప్పుడునుభర్త నెడబాసియుండరాదు. అట్టిది తటస్థించెనేని పతివ్రతయగుకాంత యెప్పుడును పువ్వులుముడవక, తాంబూలచర్వణమాచరింపక పతిరాక కెదురుజూచుచు దినంబులు గడపుచుండును.

నర్మ—ప్రియసఖీ! నేఁడు నీమూలంబున నీపతివ్రతాధర్మంబుల గనుఁగొంటి. నాచిత్తంబున కెంతయు నానందముగూర్చితివి. ఇంక నొకటియడుగఁ దలంచితిని. పతివ్రతయగుకాంత కెప్పుడును స్వబలంబుకంటె దైవబలం బెక్కుడుగనుండునని జనులువచింపుచుందురు. ఇదినిజమేనా?

చారు—అందులకు సందియమేమి? ద్రౌపదీచరిత్రమాలింపలేదా. మున్ను కౌరవులామెను నిండుసభయందు వస్త్రములొల్చుచుండఁగా నామెశ్రీకృష్ణుని బ్రార్థింప నతండు కృపాంతరంగుండై రక్షించెను గదా.

నర్మ—నీవుచెప్పినమాట నిజంబే.

చారు—భర్తనువిడనాడి కాలంబు గడపుసతిబ్రతుకుబ్రతుకే కాదు. రమణీ! నాయవస్థకు నేనేమని చింతింతు. నాభర్తసందర్శనమాచరించి నేటికిమూడువత్సరములైనది. అక్కటా! భర్తనుజూడక నేనెన్నిదినంబులిట్లు కాలంబుగడపఁగలను? భర్తయేకదా భార్యకుదోడునీడయైయుండును. అట్టిపతి నన్నుఁజూడక యిన్నివత్సరంబు లున్నయప్పుడు నేను జీవించుటవలన ఫలంబేమి? చెలీ! నిజము జెప్పుచుంటిని. ఇంక కొలదిదినములలో నాభర్త నన్నుఁజూడరాకయున్నచోఁ బ్రాణంబులు బాయుటకు సంసిద్ధనైయుంటి ఇట్టి బ్రతుకుకంటె జీవంబులఁబాయుటయే మంచిదని నాచిత్తంబునఁదోఁచినది.

నర్మ — చెలీ! కాలం బెప్పుడును నొక్కరీతిగనుండదు. చీకటు లుపోయి వెన్నెలలు వచ్చురీతి దుఃఖములుం బాసి సౌఖ్యంబులందు దినంబులు వచ్చును. కావున మనంబునం జింతపడియుండకుము. నీతో వెనుక నొకయోగిని నీభర్తను కొలందిదినంబులలోనె చూడగలవని వక్కాణించియున్నది. మహాత్ముల వాక్యంబు లనృతంబులు కావు. నీవు నీభర్తను ద్వరలోనె చూడగలవు.

7/16

చారు — సఖీ! యెక్కడి మాటలు. ఆయోగిని చెప్పి యనేకదినంబులాయెను. ఇంతవరకును బ్రాణేశ్వరుని జూడనే లేను. భగవంతుడు నా నొసట నిట్లు వ్రాసియుండంగా వేరువిధంబున నేల జరుగును.

నర్మ — చెలియా! చింతింపకుము. భగవంతుడు నీయెడ ద్వరలోనే కృపం జూపనున్నాడు. (ఇంచుక యూరకుండి) చాల ప్రొద్దుపోయినది ఇంక నే గృహంబున కేగెద.

చారు — అట్లనే పోయి రమ్ము.

(నర్మద నిష్క్రమించుచున్నది.)

చారు — (స్వగతము) అక్కటా! నా యవస్థకు నే నేమని చింతింతు. తోడికాంతలెల్లరును దమభర్తలం గలసి సౌఖ్యం బందుచుండ నే నిట్టి దుఃఖంబు ననుభవించుచుంటి. వారిమధ్యంబునం గూర్చుండుటకే నాకు సిగ్గగుచున్నది. అయ్యో! భగవంతుడు నాబ్రతు కిట్టిదిగాం జేసెను. ఇట్లగునని కలనైనం దలంపనైతిని. భర్తసేవ లాచరించుచు దోడికాంతలెల్లం బొగడునట్లు యశంబునందుదునని దలంచితినిగాని యిట్లగునని యెన్నడును దలంపనైతి. ఇబ్బంగి నింకెంత కాలము గడపుదు ?

తే. గీ. దీపతతిగానరాని మం దిరముభాతి
శారికారాజులేని పం జరముమాడ్కి
భవ్యదైవంబు లేని గ్రా మంబుపగిది
కాదె భర్తచెంగట లేని కాంతబ్రతుకు.

నన్నుజూచిన కాంతలెల్లరు బరిహాసింపుచుందురు. (ఇంచుక యూరకుండి) హా! మనోహరా! నావలన నేరంబేమి? నన్నువిడనాడి యీరీతి నిన్నివత్సరంబు లుండన్యాయమా? అగ్నిసాక్షిగవివాహంబైన నాయెడ నింతనిర్దయవహించుటకునావలనదోషంబేమి ? నిరంతరమును నీనామమే దైవమంత్రమువలె హృత్పీఠికయందుంచి భజించుచున్న నా యందిప్పుడైనను కృపవహింపవా ? ఇన్నివత్సరములు విడనాడియుండి నచో నాబ్రతుకేమగునోయని నీకుందోంచలేదా? అహర్నిశంబులునీపాదసేవనొసంగి నన్ను ధన్యగాం జేయుదువనియాసతోనుంటినిగానియీరీతిజేయుదువని యెన్నండునుదలంపనైతిని. నీయండలేనట్టినాబ్రతుకేల ? కాంతలకెప్పుడును బతిసేవయే కదా సకలసౌభాగ్యసంపత్ప్రదంబు. భార్యను హింసపెట్టుటనీబోటి పుణ్యాత్ములకుందగునా (ఇంచుకయూరకుండి) హా! దైవమా! నేనీకింత బరువైతినా. నిరంతరమునినామస్మరణం బాచరించుచున్న నన్నుకరుణతోంజూడకుండుట పాడియా. నా మనోహరసందర్శన మాచరించునట్లునీవుచేయలేవా? నాయందిట్టి నిర్దయవహించుటకు నేను నీకేమి లోపంబు గావించితిని తండ్రీ! గోపాల కృష్ణా! నీవేదిక్కని మొరపెట్టుకొన్న దీనజనంబులను నేకులరక్షించితివి నామొరాలింప వేమి కారణము ?

సీ. కోపమా లేక నా ॥ పాపమా నన్ను సం
తాప పెట్టంగనో ॥ దైవరాయ
భేదమానీకేను ॥ వాదమానాతోడ
ఖేదమున్ గూర్పంగ ॥ సాధువంద్య
వాసియా నీకిది ॥ దోసమా నాయది
యాసున జూడంగ ॥ భాసురాంగ
నేరమానావల్ల ॥ భారమా నేనువి
చారమున్ గూర్పంగ ॥ సదయహృదయ

తే. గీ. యింతవంతను గూర్పంగ స్వాంతమందు
దలఁపుఁ బూనుట గడుమంచి దా తలంప
బ్రోవవే యిపుడైన సం పూర్ణకృపను
పరమ కరుణాస్వభావ గో పాలదేవ.

అయ్యో! నాసంతాపంబు లేనిన్ను వేడికొనుటలయ్యె కాని నీకు కృపలేనప్పుడెట్లు నాయందుదయబూనుదువు. అదియుంగాక బ్రహ్మ నానొసట నిట్లు వ్రాసినాఁడు. అది యనుభవింపక నాకుఁదప్పునా! దానినిదప్పించుట కెవ్వరికైనను దరంబగునా! (ఇంచుక యూరకుండి) వెనుక నొకయోగిని నాకడకు వచ్చి చింతించుచున్న నన్నుఁ గాంచి "రమణీ! నీవు నీభర్త రాకకై యెదురుచూచుచు జింతించుచుంటివి. నీమనంబున నున్న కోరిక దివ్యదృష్టిని నేగనుగొంటి. నీభర్తసందర్శనంబు త్వరలోనే చేయఁగలవు! నీకుశుభంబు లొనఁగూడు"నని వచించెను. ఆహా! ఆయోగిని పల్కులుకూడ మిథ్యయయ్యెను గదా! ఆమె వచించి యిప్పటికి వత్సరంబైనది. ఇంతవఱకును నాతని జూడనే లేదు. నేనింక నెన్నాళ్ళుండఁ గలను. (ఇష్టదైవతమగు కాళీదేవి నుద్దేశించి) తల్లీ! దుర్గామహాదేవీ! నిన్ను నాయిలువేల్పుగాఁ బూజించుచుంటిని. నాయందు నీవు కరుణవహింపవైతివిగదా. ఓతల్లీ! భగవతీ! వేయేటికి. నీవు నాయందుఁగరుణబూని నన్ను నాభర్తసందర్శనమాచరించునట్లు చేయకపోతివేని నేను బ్రాణంబులు బాయుట నిజంబు. ఇదే ముమ్మాటికిని బ్రతిజ్ఞచేయుచున్నాను.

[అంతనేపథ్యమున]

భక్తురాలా! చారుమతీ! నీభర్త యిచ్చటికింక మూడుదినంబులలో నరుదెంచును. నామాటనమ్ముము. నీభక్తికిసంతసించితిని. నీకుడిహస్తంబుతో విగతజీవులను స్పృశించితివేని సజీవులగుదురు. ఈవరంబు నీకొసంగితిని. మనంబునఁ జింతదక్కియుండుము.

చారు—ఆహా! ఏమినాభాగ్యము. భగవతి నాయందుఁ బ్రసన్నయైనది. నాకు వరంబుగూడ నొసంగెను. నేఁడుకదా నాకానంద మబ్బినది. ఇంక నేనుజింతవీడి మనోహరపాదసందర్శనంబున కెదురు చూచుచుందు.

(నిష్క్రమించుచున్నది.)

ఇది చతుర్థాంకము

HYDERABAD

సంగీత జయంత జయపాలము.

పంచమాంకము.

చారుమతి సౌధము.

[చారుమతి—జయపాలుడు ప్రవేశము.]

(15) పాట—చారుమతి కేదారరాగము-రూపకము.

1 ధన్యురాలనైతినిమీసు । దర్శనమున ప్రాణనాథ । మాన్యచరిత
నినుగంటిని । మానితనైతి॥ ధన్యురాల॥

2 ఆయుమాటాకువిభవ । మందితిసుఖముల జెందితి । మాయురే
మిముకనుఁగంటి । మహిని వెలసితి॥ ధన్యు॥

3 చిరతపంబుచేసియుంటి । వరదర్శనమునుగంటిని । సిరులగంటిసౌభా
గ్యము । జెందియుంటిని ॥ ధన్యురా॥

చారు—సీ. ఇదికదా సుదినంబు తుదిలేనినాచిత్త
సంతాపమెల్లను సమసిపోయె
నిదికదా సుదినంబు మదిరాత్ములందున
వెలలేనికీర్తితో మెలఁగగంటి
నిదికదా సుదినంబు మదనారిపాదముల్
భజియించినందుకు ఫలముగంటి
నిదికదా సుదినంబు మదనసుందరమూర్తి
వౌనినుగాంచు భాగ్యంబుగంటి

తే. గీ. నేమి చెప్పుదు నాభాగ్య । మిపుడు నీకు
వేచియున్నందులకు నిన్నుఁ । జూచినాను
ధన్యనైతిని నీపాద । దర్శనమునఁ
గలరె నను బోలు పుణ్యులు । క్ష్మాతలమున.

మనోహరా! భవదీయముఖారవిందసందర్శనంబునం జేసి నాకెంతయో యానందము గలిగినది. మీపాదదర్శనం బాచరించి నేటికి మూడు వత్సరంబు లైనది. పుట్టినింటికడ కాంతనిన్నాళ్ళుంచుటకు మీమనం బెట్టుసమ్మతించె. మిమ్ము విడనాడిన నాటినుండియు దినమొక యుగము గాఁ గడపుచు మిమ్ముల నెప్పుడు చూతునాయని వేచియుంటిని. నన్నీరీతి విడనాడి యుండుట మీకు న్యాయమనితోఁచెనా. సద్గుణంబులు గల పడఁతికిఁ బతిపదాంబుజసేవకంటె నితరంబు లేదుకదా. మీరు నేఁడొకరేపటో రాకయుండినఁ బ్రాణంబులఁ బాయుటకు సంసిద్ధనైయుంటిని.

తే. గీ. కాంచఁగలిగితి మీరూపు । గఱువుదీర
జేయఁగానోఁచినాను మీ । సేవ కాంత
లందున సుకీర్తి బొందంగ । నలరినాను
కలరె నను బోలు ధన్యులు । క్ష్మాతలమున.

జయపా—రమణీ! ఎఱుగుదువుగదా మా రాజకుమారుండగు జయంతుని? అతనికి నాకును అతిమైత్రి.

తే. గీ. మఱవగాఁ జేయఁజాలను । భాగ్యభోగ్య
ములను; కాంతపైనుండెడు । భూరిప్రేమ
తల్లిదండ్రుల; దలఁపగా । ధరణియందు
స్నేహమెంతకుఁ జాలదు । నీరజాక్షి.

శా. ఆమిత్రుండును నేనునుం ఘనసుఖ । వ్యాపారమే పారఁగా
భూమిన్ సంతతమున్ జరింపుచును మా । పూబోండ్లపై నుండు న

త్ప్రేమఁ బీడితిమేమి చెప్పఁగలనో ॥ బింబోష్ఠిరో యిప్పుడా
హా! మిత్రుండు గతించె; సన్నిటుల చింతాంభోధిలోఁ ముంచెసూ

తన్వీమణీ! నాకురు జయంతునకు నున్న మిత్రత్వమును వర్ణించుటకు శేషునకైనను దరంబుగాదు. పండిన నొక్క తేయాత్రలంబు సందేపండవలెను. భుజించిన నొక్కకంచమునే భుజింపవలెను. ఒక్క తృటికాలంబైనను మేమొక్కరును బాసియెఱుంగము. మా మిత్రత్వమునకు భంగముకలుగఁజేయవలెనని యెందఱో యెన్నియో ప్రయత్నములాచరించి తుదకు వ్యర్థప్రయత్నులైరి.

మ. ధరణీపాలుని పుత్రునింగలసి మోదంబార భూమిన్ నిరం
తరముల్ గాలముబుచ్చుచుంటి; నకటా ॥ తన్వాంగిరో యిప్పుడా
వరమిత్రుండు గతించుటల్ వినుగనన్ ॥ భావించి యేతెంచితిన్
సరసీజానన నాదునేరము కృపన్ ॥ సైరింపుమీ వేఁడెదన్.

చారు—నాథా! మీరంతమాట పలుకఁ జెల్లునా? మీపాద సేవకురాలను గదా.

జయపా— తే. గీ ఎన్నినాళ్లులాయెను కదా ॥ యింతినిన్ను
గాంచి; యాత్మ కానందంబు ॥ గలిగెనాకు
నిన్ను వీక్షించుటంజేసి ॥ నీరజాక్షి
తప్పుసైరింప వేఁడఁగాఁ ॥ దగదొనిన్ను

రమణీ! పుట్టినింటికడ నిన్నాళ్లు నిన్నుంచి దుఃఖములపాలు జేసిన పాపుండ. నాకై యెంత యారాటంబు బడితివోకదా

చారు—నేనందినయారాటంబంతయు మీముఖ సందర్శనంబున నడఁగెను. మీపాదసేవసేయు భాగ్యంబు నేటికి లభించినది. అదియే నాకానందము. (ఇంచుక యూరకుండి) నాథా! ఓసికేమిగాని, మీకుఁ బరమమిత్రుండగు జయంతుని యకాలమరణంబునకుఁ గారణంబదుగవచ్చునా!

8

జయపా—ఆకారణము చెప్పెదగను. ఈకలికాలంబున నావిధాత,

తే. గీ. మూర్ఖులనుమూలగూర్చుచు నమలినాంగ
పెక్కువస్త్రంబులిల జీవింపజేయు
సుందరాంగుల గూడి యానందమును
యౌవనాంగుల కిచ్చుచుండు నకటచాల

మఱియు, తే. గీ. బిడ్డలను డబ్బుకాసించి విక్రయించు
వారు; జారునిపొందు కై పతులజంపు
వారు; జన్మంబునందియున్నారు జగతి
కట్టి! యేమిచెప్పుదు కలి కాల మహిమ.

చారు—(తనలో) నాథుండు చెప్పిన రెండు వాక్యములందు విశేషార్థంబు స్ఫురించుచున్నది. ఈయన యిట్లు వచించుట కేమికారణమో కదా. (ప్రకాశముగా) మనోహరా! మీరు చెప్పిన రెండవవాక్యంబునఁగల యర్థంబు నాకుఁ దెలియుటలేదు.

జయపా—తరుణీ! అందు విశేషార్థమేమియును లేదు. ఇక్కలికాలంబున నట్టి కాంతలుండిరని చెప్పితిని.

చారు—ప్రపంచంబునంగలవారందఱునట్టివారని యేనామీయభిప్రాయము లేక సద్గుణంబులుగల వధూటులుకూడ గలరనియా!

జయపా—సద్గుణంబులు గలవా రరుదని నాయభిప్రాయము. (ఇంచుక యూరకుండి) సతీమణీ! ఆప్రసంగమంతయునిప్పుడేల? మార్గాయాసంబున డస్సియుంటిని. కావున నిద్రించు కోరియుంచి బడలికవాపుకొందును. (శయ్యపైఁబరుండి) మాఱుచిలిని ఈముంచను క్రిందనుంచి వసూలాట నంటుకొనుచూ (అని నిద్రపోవుచున్నాఁడు.)

చారు—(స్వగతము) మనోహరుఁడు వచ్చుటచేసి నామనంబెంత ఫలప్రమదము బైనది. భర్తను సేవచేయు భాగ్యంబు నేటికి ల

భించినదికదా. (ఇంచుక యూరకుండి) నాథునకిదివఱకిట్టిది యీమంచముక్రిందనున్న మాట చెప్పవలదని నానాథుడు వచించె. ఇదేమి యున్నదోకదా. మాటవిప్పి చూతునా. అట్లాచరించితినేని నాథునాజ్ఞనుల్లంఘించినదాన నగుదు. అట్లుగాదు. నాథుండు నాకొఱకేదియో తెచ్చియుండి పరిహాసంబున నట్లు పలికియుండును. కావున చూచెదను. (అని మంచముక్రిందనున్న మూటను విప్పిచూచి) ఏమిది! ఆశ్చర్యముగనున్నది. అస్తికలమూట యేటికి దెచ్చెనోకదా నాథుండు నాకొఱకేదియో తెచ్చెనని యనుకొంటిని. తుదకివి యస్తికలయ్యెను. కానిమ్ము. ఇదియెప్పటివలెనే మూటగట్టియుంచెదను. (అని యట్లు చేయుచున్నది)

(మంచముక్రిందనుండి జయంతుడు లేచి మిన్నకుండు)

జయం — (కోపముతో)

పంచచామరము.

భయంబులేక మిత్రు నాదు భార్యగూడి యిట్టులన్
శయాతలంబునందు నిష్ఠ సంతసంబు జెందుచున్
నయంబుగాను నెంచి పాడి నావె దుర్మదాత్మమా
రయంబునన్ ఖడ్గాసిచేత ప్రాణమూడదీసెదన్.

ఓరీ! మిత్రద్రోహీ! ఎంతకార్యంబాచరించితివిరా! నాస్నేహముగలదని నిన్ను గొంపుచ్చినను సిగ్గులేక నావెంటవచ్చి యిట్టిద్రోహకార్యంబాచరించితివా. నిన్ను నమ్మి నేనెంతమోసపోయితిని. బాల్యంబాదిగ నావెంట జరించుచుండ గపటంబెఱుంగనివాడవని తలంచితిని గాని యిట్లొనర్తువని దలంపనైతినిగదా! నీదుర్వర్తనంబంతయు మొన్న వేశ్యతో సంభాషించినప్పుడే తెలిసినది. ఓరీ! దుష్కర్మా! నీకామము దీర్చుకొనుటకు స్నేహితునిభార్యయే కావలసివచ్చెనా. ఔరా! ఎంత పనిగావించితివి. ఓరీ! పాపాత్మా! పరాంగనలను రమించుటకేనా బ్రహ్మసృష్టించినది. ఇట్టికార్యంబాచరించుట పాపంబనియైనను నీమదికి

దోఁచలేదా. ఆవేశ్యను నేను గోరినప్పుడు పరాంగననుగూడుట పాపం బని నీవు నాకెన్నియో బుద్ధులుగఱపితివి. నీనీతులు కాలిపోయెనా. అపుడు మోహాంధకారంబున మునింగియున్న నీకు నీతులు దోఁచునా (ఆలోచించి) ఇట్టి మహాకార్యంబాచరించిన యీపాపాత్ముని మదీయకర వాలంబున ఖండించి కృతార్థుఁడ నయ్యెద. (అని జయపాలుని ఖంఠంబు నఱకికి చారుమతి జూచి) హా! యెంత యకార్యబాచరించితిని. (నలుది క్కులుచూచి) ఇది యంతయు మాయగఁదోఁచుచున్నది. ఈకాంత నా భార్యకాదే. ఈమనుజుఁడను మామిత్రుఁడాదికాదు. (చచ్చినజయపాలు నింజూచి) హా! జయపాలా! మిత్రశేఖరా!

(16) సాగు—జంయుతుమ. ఫీలురాగము—రూపకము.

1 చ పితినామతిలేక । సఖా ॥ చంపితినా॥
మోచఁసేయుక । యుగ్రముదాలిచి ॥ చంపితినామిత్రి॥
2 నాసతియనుకొని । మోసముజెందితి । వాసిగఘోషముగట్టుకజాల
క ॥ చంపితినా॥
3 ప్రాణసఖుని నీదుప్రాణనాదసతి । దీనుఁడనైతిని తెలివిడదాకగతి॥
చంపితినా॥

తే. గీ. నాదుభార్య పజ్జను జేరి నావటంచు
కలకుఁ ద్రితిని గంఠంబు నఱకినాఁడ
కట్టు! మితిలేని పాపంబు గట్టుకొంటి
సిందు కేమంచు జింతింతు చెందమందు.

అయ్యో! కోపంబుచే నొడలు తెలియకనిన్నిరీతిగాసి జేసితిక దా, ఎంతపాపంబు గట్టుకొంటి. రఘువానిన్ను జిన్నతనంబునుండియునాతో

తే. గీ. స్నేహమొనరించునట్టులు జేసినాఁడ
నెంచలేనిభాతిని సంచరించినాఁడ

నీవె నాప్రాణమంచును నే నెంచినాఁడ
పాపినైనీకు ప్రాణంబు నే బాపినాఁడ.

నీకు మిత్రుండనై మెలంగుచును నీతోఁ జరించుచు సంతసంబున గాలంబుగడపుచు నీదగు ప్రాణంబులు గూడ బాపితినిగదా. నివంటి మిత్రుండు నాకు వేయి జన్మంబులు తపంబాచరించిన దొరకునా. అక్కటా! చేతులారఁ జంపుకొంటిని. (ఇంచుక యాలోచించి) ఆహా! యీమందిరంబునకు నేనెట్లువచ్చితినో కదా. ఈమె వీరసేనగా జయపాలుని భార్యవలెనే దోఁచుచున్నది. ఇప్పుడు నే నేమి చేయుదును? హా! భగవంతుఁడా! నాచేత నెట్టి దుష్కార్యం బాచరింపఁ జేసితివి. (పరికించి) అదిగో! ఆమె నిద్రనుండి లేచుచున్నది. (భయము నభినయించుచున్నాఁడు.)

చారు—(నిద్రలేచి) మార్గాయాసంబున డస్సియుండుటచేనా థుండింకను నిద్రించుచునే యున్నవాఁడు. (అతనిపరికించి) హా! ఏమిది ఇరువురము గలసి శయనించి యుండఁ, నేనుమాత్రము నిద్రలేచునప్పటి కీతనికంఠము నఱకఁబడియుండెను. అయ్యో! నాప్రాణ కేమనిచెప్పగ తు. పెక్కువత్సరంబులనుండి నిజపాదదర్శనంబీయని మనోహరుండు నెం చె. ఇంక నాతని సేవచేసి కృతార్థురాల నగుదునని తలపోయుచు సంత సించుచుండగా నాకిట్టియవస్థ గాఁ జెల్లునే మనోహరా! మీకోమలశరీర ము నెట్టిగతిలోఁ జూడవలసివచ్చెను. నిర్భాగ్యురాలనగు నాతోఁగూఁడి యుండుట కిచ్చలేక దివం బలకరించితిరా. నాకునిద్రరాకున్నచో నిం తముప్పు వాటిల్లకుండు నేమో కదా. ఒకదినంబైన మీపాదసేవ జేసి యెఱుంగనుగదా. పాపాత్మురాలనగు నాకాభాగ్యముకూడ లభించునా. (ఇంచుక యారకుండి) అక్కటా! కంఠమునఱకఁబడియుండుట కేమి కా రణమో కదా. ఏదుర్మార్గుండీసౌధంబు బ్రవేశించి యిట్టి ఘోరకృత్యం బాచరించెనో యెఱుంగరాదు. (ప్రక్కందిరిగి జయంతునిజూచి) ఓరీ

దురాత్మా! నీవెవ్వఁడవురా! అర్ధరాత్రంబున నాసౌధంబుఁజొచ్చి నిదు రించుచున్న యున్నాఁ కంఠంబు నంటితివి. దుర్మతీ! నీవిట్టియకార్యం బాచరించుటకుఁ జేయు లెట్లాడెనురా! నాయనోహరుఁడు నీకేమియపకా రం బాచరించెను. ఏ తలఁపుతో నీ యంతఃపురము జొచ్చితివి.

జయం—(భయము నభినయించుచు) కాంతాశిరోమణీ! నేనే మీదేశంబునకు నే రాజకుమారుఁడ. నీ నాథునకు నే నత్యంతసఖుఁడ. నా యభిధానంబు జయంతుఁ డండ్రు. నేను మాయత్తవారింట భార్యా సహితుఁడనై నిద్రించితిని. ఇంత మేల్కాంటిని. ఆమాయ యేమియో నాకుఁ దెలియకున్నది. ఇప్పుడు నీకునా సఖుఁడు నన్ను వంచించి, నాభార్య పజ్జనుఁ జేరినాఁడు వంచించి, క్రోధవశంబున మొదలు తెలియక యిట్టియకా ర్యం బాచరించితిని. నన్ను నీ వేశిక్ష విధించఁ జేసినను సంసిద్ధుఁడనై యుం టిని. నీకు భర్తృశోకంబు దెచ్చి యుంటిని నాత్మ నీకరవాలంబు చేయుత్తుక నడికి పుణ్యముగట్టుకొమ్ము.

చాము—ఓయీ! రాజకుమారా! నీవు మారాజకుమారుఁ డవే. నాప్రాణేశుని కనుఁగు సఖుఁడవనికూడఁ దెలియుదు. కాని, నా మనోహరుండు నీవు గతించితివని వచించినాఁడు. గతించినవాఁడవు తిరిగి యెట్లు వచ్చితివి?

జయం—సోదరీమణీ! నే నెఱింగినంతవఱకు నిజంబు బల్కెద. మాయత్తవారింట నిద్రించితిని. ఇచ్చట మేల్కాంటి.

చాము—(తనలో) ఇది యాశ్చర్యముగ నేయున్నది. (ఆలోచించి) ఇందుకు నే నాలోచింపనేల. కాళీమహాదేవి నాయందుఁ గృపాంతరంగ యై మరణించినవారిపై నా కుడిహస్తంబు మోపినచో సజీవులగుదురని వ రంబిచ్చెనుగదా. ఆవరప్రభావంబున నానాథుని జీవింపఁ జేసెద. (ప్రకా శముగా) రాజనందనా! నీవు చింతపడకుము. నీకు మిత్రుఁడును, నాకు

ప్రాణేశ్వరుఁడు నగునితనిని దృటిలో జీవింపఁజేసెదను. (అని తన కుడి హస్తముచే జయపాలుని స్పృశించుచున్నది.)

[అంతటఁజయపాలుఁడు లేచుచున్నాఁడు]

జయపా—(కన్నులు నులిమికొనుచు) రమణీ! నిద్రినుండిననన్ను మేల్కొలిపితివేల? (అని ప్రక్కనున్న జయంతుని విలోకించి) ఏమిదీ! ఆశ్చర్యముగనున్నదే! ఓయీ జయంతా! మరణించిన నీవు భూతంబవై వచ్చితివా!

జయం—నాచే వధింపఁబడిన నీవును నట్లేవచ్చితివా!

జయపా—(తనలో) ఇదివింతగానున్నది. మరణించిన యీతఁడుమరల నెట్లు బ్రతికెనో కదా, నాకు భీతి కలుగుచున్నది.

జయం—మిత్రమా! ఏమి యాలోచించుచుంటివి? నేను నీసఖుండనగు జయంతుడనే (అని సమీపించుచున్నాఁడు)

జయపా—నీవు భూతమువలెఁ దోచుచున్నావు. నన్ను సమీపింపకుము. చచ్చిపోయిన నీవుమరల నెట్లు వచ్చితివి?

జయం—నేను చావలేదు. నాచే నీవిప్పుడు చంపఁబడి మరల నీభార్యా ప్రభావంబునంజేసి బ్రతికితివి.

జయపా—(తనలో) ఈసంగతి నాభార్యనే కనుఁగొందు(చారుమతిని విలోకించి) రమణీ! ఏమిది? ఇదియంతయు నాకద్భుతంబుగఁ దోచుచున్నది.

చారు—మనోహరా! మీరు నిద్రిజెందు సమయంబున మంచముక్రిందఁబెట్టిన మూటనంటవలదని వచించితిరి. కాని నేనూరకుండక నాకేమి తెచ్చితిరోయను నాసచే దానినివిప్పి యందస్తికలు జూచి, మరల నెప్పటివలెనుంచినిద్రిబోతిని. పిదప నీజయంతుఁడెట్టులో వచ్చిమీకంఠంబు నఱికి చింతించుచు నిలఁబడియుండ నేను మేల్కని యాతనిం

గాంచి మిమ్ములఁజంపుటకుఁ గారణంబడిగితిని, అందుల కాతఁడు తన భార్యపజ్జను మీరు పరుండిరను తలంపున నట్లుచేసితినని చెప్పెను.అంతట నేను నాకు గాళీమహాదేవి యిచ్చిన వరప్రభావంబున మిమ్ము బ్రతికించితిని. ఆతండును నట్టులే బ్రతికెనని నా నమ్మకము.

జయపా—(తనలో) ఏమి! నాతరుణీ ప్రభావము. (ప్రకాశముగా)

శా. నీపూలంబునఁజూడగల్గితిని నా ♦ నెయ్యంపు మిత్రోత్తముల్
భామా! చచ్చినయట్టి మమ్ముబ్రతికిం ♦ పంజేసి నాపీవహా
నీమాహాత్మ్యము నెన్నగాను దరమా ♦ నే మాకు వీక్షింపగన్
భూమిన్, జూడగలేదుసుమ్మెచట ని ♦ న్నుంబోలురామామణీ.

(17) సాంగు—జయంతుడు॥ వినుతసుగుణశీలా అనువరుస

1 బ్రతికించితివమ్మా నీపతినినన్ను సాధ్వీ ॥ బ్రతికించి ॥ నాతులపతివ్రతవునీవు సాధ్వీపొగడదరమే ॥ బ్రతి ॥ గారీకృపచేసీదగు కాంతు బ్రోచినావు। భూరిమాహాత్మ్యముచేననుబ్రోచినావునీవు ।యీధారుణిలోనీకుసాటి తన్వులందుగలరే ॥ బ్రతికించితివమ్మా ॥

2 పుట్టినవంశంబునకునా । మెట్టినకులమునకు । నీయట్టికీర్తి దెచ్చినట్టి యంగనలిలగలరే । ఓపట్టినీకు జేయువాడ వందనములుగోనుమా । బ్రతికించితివమ్మ॥

జయం—కాంతాశిరోమణీ! ప్రాణంబులఁబాసిన మమ్ముసజీవులుగఁ జేసి, మామిత్రత్వమును మరల గలిపిన మహాపతివ్రతవగు నీకు నమస్కరింపుచున్నాను.

(నమస్కరించుచున్నాఁడు.)

(జయపాలునిజూచి) మిత్రమా! నేనేకారణంబున మాయత్త వారి గృహంబున నటంచబడితిని?

జయపా—అదియంతయు నీసుందరుచాత రహస్యంబుగఁ దెలిపెద. ఇకముందుము పూర్వపుభాతిని స్నేహితులమైతిమి. అదియేనాకుఁ బదివేలు. ఇంక మఱేమి కావలెను?

జయ—ఇంకఁ గావలసినదేమున్నది. అయిన నిట్లనుఁ గాక.

తే. గీ. తరుణులెల్ల సన్మార్గ వర్తనము గలిగి
పుణ్యశీల యీమెవలె నుర్వి నుండురు గాక
న్యాయమన్యాయమెఱిఁగి భూనాధుఁడెల్ల
ప్రజల నేలుచుండునుగాక భర్గకృపను.

(అందఱు నిష్క్రమించుచున్నారు)

ఇదిపంచమాంకము.

సంపూర్ణము.

SREE VEMANA ANDHRA ... HYDERABAD

బాలవితంతువిలాపము.

జాలిపుట్టించు పద్యములు. బాలవితంతువుల దురవస్థను కన్నులగట్టినట్లు వర్ణింపబడినవి. ఒక్క పద్యమువిన్నను వజ్రమువంటి హృదయమైనను వడగండ్లవలె కరగిపోవును. ఇంత కరుణరసప్రధానమగు గ్రంథము ఆంధ్రభాషలో లేదు. శైలిమధురము. కరుణారసప్రధానము. కన్యాశుల్కము వరశుల్కము బాల్యవివాహము వృద్ధవివాహము. విషమవివాహాదులవల్ల మూడు కీడులను చేటతెల్లముగా దెలుపుచు నీతిబోధకమై విలసిల్లు హృద్యములగు పద్యములు.

వెల 0—5—0

దొరకుచోటు:—

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

బుక్ సెల్లర్స్,

రాజమండ్రి.

SREE VEMANA ANDHRA ... NILAYAM
HYDERABAD-DN.
1923.

శ్రీ[illegible]విలాసము	0	10
విచిత్రబిల్హ[illegible]యం వృ॥ అ॥	0	8
[illegible]	0	12
[illegible]జయం ఇ॥ యె॥	1	0
చింతామణి కా॥ నా॥	1	2
పద్మవ్యూహము	1	0
శ్రీరామవిజయం కో॥ వ	0	10
సంగీత స్వైందవార్జునీయం గా॥ శ్రీ॥	0	8
సంగీతపాశుపతార్జునీయం ,,	0	8
సీతాకళ్యాణం ,,	0	8
గాంధీవిజయధ్వజం శ్రీ॥ కృ॥	1	0
తిలకుమహారాజు నాటకం	1	0
అం[illegible]నాటకకృతులు ,, మొదటిభాగం	0	10
డిటో రెండవభాగం	0	10

నవలలు.

సౌందర్యతిలక చి॥ ల॥	1	0
కర్పూరమంజరి	1	0
సుధాశరచ్చంద్ర	1	0
గణపతి 1 & 2భా	1	8
అహల్యాబాయి	0	12
హేమలత	0	12
రాజరత్నము	0	12
సిద్ధార్థచరిత్ర	0	10
రామచంద్రవిజయం	0	10
రఘుకుల చరిత్ర	0	10
భారతకథామంజరి	0	8

వినోదములు 1 & 2భా	0	8
డిటో 3భా	0	8
కృష్ణవేణి	0	6
మణిమంజిరి	0	6
నందచరిత్ర	0	4
సువర్ణగుప్తుడు	0	4
సాక్షి పా॥ ల॥ క్యాలికో	2	0
పద్మావతి వృ॥ అ॥	1	8
ప్రసన్నముఖి చ॥ మూ॥	1	0
ఇందుమణి	1	0
ఆనందమఠ	1	0
కపాలకుండలి	1	0
యశస్తిలక	0	10
చిత్రలేఖ	0	10
శ్రీదేవి	0	10
లలితకుమారి	0	10
పెద్దాపురం సంస్థానచరిత్రం	0	10
పురంజయ	0	14
హమీర్ సింగు	0	12
ఆళహారసింగు	0	8
దాదాబాయినౌరోజి	0	3
శివాజీచరిత్ర	0	3
బేతాళునియద్భుతకథలు వే॥ వెం॥ ...	0	12

స్త్రీలకు ఉపయోగించు పుస్తకములు.

పాటరామాయణము	1	0

ఆంధ్రనాటకములు.

	రు	అ
చిత్రనళీయము ధ. కృ.	1	6
విషాదసారంగధర	1	6
పాంచాలీస్వయంవరము	1	2
మోహినీరుక్మాంగద	1	2
ప్రమిలార్జునీయము	1	2
చంద్రహాస	1	2
బృహన్నల	1	2
ముక్తావళి	1	2
వరూధిని	1	2
చిరకారి	1	2
గయోపాఖ్యానము॥చి॥ ల	0	8
ప్రసన్నయాదవము	0	8
పారిజాతాపహరణము	0	8
చతురచంద్రహాస	0	8
స్వప్నవాసవదత్త	0	6
పార్వతీపరిణయం	0	[illegible]
సంగీత సత్యావిజయమను హరిశ్చంద్ర చ॥ మా॥	1	0
సంగీతసావిత్రి చ॥ మా॥	1	0
సంగీతప్రహ్లాద	0	12
మహారాష్ట్రవిజయం	0	12
చంద్రకాంత పాటలు	0	10
సంగీత స్త్రీసాహసము	0	12
సంగీత శశిరేఖ	0	8
రంగారాయ కదనసమ వాకారము. బొబ్బిలియుద్ధము కా॥ సా॥	1	0

	రు	అ
కన్యకాపరమేశ్వరి	1	0
సుగుణమణి వ॥ బా॥	0	10
శ్రీరామజననము ద్రో॥ సీ॥	0	8
శ్రీరామప్రవాసము	0	8
శ్రీరామవృద్యోగము	0	8
శ్రీరామవిజయము	0	8
శ్రీరామఅశ్వమేధము	0	8
పాండవఅజ్ఞాతవాసం	0	8
సారంగధర	0	8
సంగీతజయంతజయపాలం	0	8
ఉషాపరిణయము	0	8
హస్తినాపురము	0	8
ద్రౌపదీ పరిణయము	0	12
విజయబొబ్బిలి	0	12
శ్రీకృష్ణతులాభారము	0	1[illegible]
వైదర్భీవిలాసము	0	10
సామ్రాజ్యోదయం	0	[illegible]0
ఆంధ్రపతాకము	0	12
పాదుకాపట్టాభిషేకం పాటలు	0	12
లంకాదహనము పాటలు	0	10
గులోబకావళి అ॥ సు॥	1	0
ఊర్వశీశాపవిమోచనము	1	0
జయచంద్రచంద్రరేఖావిజయమను లాల్ గోహరు	0	10
ప్రతిజ్ఞాపాండవము	0	10

వలయువారు

కర్రా అచ్చయ్య అండ్ సన్సు,

బుక్కు సెల్లర్స్, రాజమండ్రి.